# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ బుధవారం, 05 - ఫిబ్రవరి - 2025 సంపుటి : 16 సంచిక : 180 పేజీలు 08 వెల : 6/-




## కులగణన, ఎస్సీ వర్గీకరణలకు ఆమోదం

**ఎస్సీ వర్గీకరణకు మద్దతిచ్చిన ప్రతిపక్షాలు ఏటా ఫిబ్రవరి 4న సామాజిక న్యాయ దినోత్సవం : ముఖ్యమంత్రి**

**అసెంబ్లీలో విపక్షాల నిరసనల**

**మాదిగలకు 9%.. మాల, ఉప కులాలకు 5%.. ఇతరులకు 1% క్రీమీలేయర్ సిఫారసును తిరస్కరించిన ప్రభుత్వం**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలోని ఎస్సీలను 3 గ్రూపులుగా విభజిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. షెడ్యూల్డు కులాల్లో సంఖ్యాపరంగా అధికంగా ఉన్న మాదిగ, ఉప కులాలకు 9% రిజర్వేషన్లు ఖరారు చేసింది. మాల, ఉప కులాలకు 5%బీ అత్యంత వెనకబడిన బుడ్గ జంగం తదితర కులాలకు ఒక శాతం రిజర్వేషన్‌ను కేటాయించింది. ఈ మేరకు ఎస్సీ వర్గీకరణపై నియమించిన జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ నివేదికను తొలుత క్యాబినెట్‌లో, ఆ తర్వాత అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించింది. తద్వారా, సుప్రీం తీర్పు అనంతరం ఎస్సీలను వర్గీకరించి, రిజర్వేషన్లను ఖరారు చేయడంలో దేశంలోనే మొట్టమొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. కమిషన్ సిఫారసు చేసినా.. వర్గీకరణలో క్రీమీలేయర్ విధానాన్ని అమలు చేయడం లేదని ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు గత ఏడాది ఆగస్టు ఒకటో తేదీన ఇచ్చిన తీర్పుపై స్పందించిన తెలంగాణ ప్రభుత్వం.. వర్గీకరణకు కట్టుబడి ఉన్నట్లు అదే రోజు ప్రకటించిన విషయం తెలిసిందే. ఎస్సీ వర్గీకరణ అమలుకు

మిగతా 8లో..

## 'స్థానికం'లోనే బీసీలకు 42 శాతం సీట్లు

### చట్టపరంగా అవకాశం లేకపోయినా మేము సిద్ధం

- బీఆర్ఎస్ సర్వే ప్రకారం రాష్ట్రంలో బీసీలు 51 శాతమే.. మా సర్వే ప్రకారం 56.33 శాతం
- వారి సర్వేలో ఓసీలు 21%, మా సర్వేలో 15.79%
- కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు వివరాలు ఇవ్వలేదు
- సర్వేలో పాల్గొనని సభ్యులకు మాట్లాడే అర్హతలేదు
- శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన
- కులగణను ఏకగ్రీవంగా ఆమోదించిన సభ
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కాంగ్రెస్ పార్టీ తరఫున 42 శాతం సీట్లు ఇస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి శాసనసభ వేదికగా ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే రాజ్యాంగ సవరణ జరగాల్సి ఉందన్నారు. ఒకవేళ చట్టపరంగా అంత శాతం రిజర్వేషన్లు కల్పించలేని పరిస్థితి ఏర్పడితే.. తమ పార్టీ మాత్రం 42 శాతం సీట్లు ఇస్తుందని స్పష్టం చేశారు. తమ పార్టీలాగే బీఆర్ఎస్, బీజేపీ కూడా బీసీలకు 42 శాతం సీట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయా? అని సవాల్ చేశారు. చిత్తశుద్ధి ఉంటే ఇదే శాసనసభ నుంచి ఆ రెండు పార్టీలు బీసీలకు మాట ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కులగణన సర్వేపై మంగళవారం శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేశారు. బీజేపీ సభ్యుడు పాయల్ శంకర్‌ను అపోహల సంఘం మాట్లాడిస్తున్నట్లు కనిపిస్తోందంటూ పరోక్షంగా బీఆర్ఎసనుద్దేశించి వ్యాఖ్యానించారు.

మిగతా 8లో..

## పార్టీ ఫిరాయించిన ఎంఎల్ఎలకు నోటీసులు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఎంఎల్ఎల పార్టీ ఫి రాయింపు వ్యవహారంలో కీలక పరిణామం చోటు చే సుకుంది. తాజాగా బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చే రిన 10 మంది ఎంఎల్ఎలకు అసెంబ్లీ కార్యదర్శి నర సింహాచార్యులు మంగళవారం నోటీసులు జారీ చే శారు. సుప్రీం కో ర్టు ఆదేశాల మేరకు ఈ నోటీసులు జారీ అయ్యాయి. పార్టీ ఫిరాయింపులపై లిఖిత పూ ర్వక సమాధానం చె ప్పాలని నోటీసుల్లో పేర్కొన్నారు. పార్టీ మారిన ఎం ఎల్ఎలపై అనర్హత వేటు వేయాలని బిఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. పా ర్టీ ఫిరాయించిన ఎంఎల్ఎలపై నాలుగు నెలల్లో చ ర్యలు తీసుకోవాలని గతంలోనే తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. అయినప్పటికీ ఎ లాంటి పురోగతి లేక పోవడంతో బిఆర్ఎస్ పార్టీ సు ప్రీం కోర్టును ఆశ్రయిం చింది. 2023 అసెంబ్లీ ఎన్నిక ల్లో బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన పది మంది ఎం ఎల్ఎలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిపై అనర్హత వే టు వేయాలంటూ ఇప్పటికే బిఆర్ఎస్ పార్టీ హైకోర్టు లో పిటిషన్ వేసింది.

మిగతా 8లో..



## మీవి ఖాళీ నినాదాలు.. మావి అభివృద్ధి విధానాలు

- అప్పుడు పావలా మాత్రమే ప్రజలకు చేరితే.. ఇప్పుడు రూపాయి అందుతోంది
- గుడిసెల్లో ఫోటోలు దిగుతూనే..వాళ్లపై చర్చను బోరింగ్ అంటారా?
- మేం పేదలకు నల్లా నీళ్లు ఇవ్వడంపై నజర్ పెట్టాం
- రూ.12లక్షల వరకు వేతన జీవులకు పన్ను ఊరట కల్పించామని వ్యాఖ్య

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ ఊహించినట్లుగానే మంగళవారం ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో విమర్శనాస్త్రా లు సంధించారు. ముందుగా ఆయన బుధవారం నాటి ఢిల్లీ ఎన్నికల్లో తన ప్రత్యక్ష ప్రత్యర్థి ఆప్ అధినేత అర్వింద్ కేజ్రీవాల్‌పై విరుచుకుపడ్డారు. క్రితం వారం పార్లమెంట్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన ప్రసంగంపై లోక్‌సభలో మంగళవారం నాడు చర్చకు ప్రధాని మోడీ సమాధానం ఇచ్చారు. 'కొందరు రాజకీయ నేతలు దృష్టి జాకుజీలపై. స్టైలిష్ షవర్లపై ఉంటుంద'ని అంటూ మోడీ తన విమర్శలు ప్రారంభించారు. ఆప్ అధినేత ఢిల్లీ ముఖ్యమంత్రిగా 'అద్దాల మేడ'గా అభివర్ణిస్తున్న బంగళా కోసం విలాసవంతమైన సాధనాలు, ఫర్నిషింగ్‌లపై రూ.45 కోట్ల మేరకు పన్నుచెల్లింపుదారుల డబ్బు వెచ్చించినట్లు వచ్చిన ఆరోపణలు, కేజ్రీవాల్‌ను అన్యాపదేశంగా మోడీ తన సమాధానంలో ప్రస్తావించారు. 'కొందరు నేతల దృ ష్టి అంతా జాకుజీలు, స్టైలిష్ షవర్లపైనే ఉంటుంది. కానీ మా దృష్టి అంతా ప్రతి ఇంటికీ నీటి కనెక్షన్లు ఇవ్వడంపైనే, మా ప్రభుత్వం 12 కోట్ల కుటుంబాలకు కుళాయిల ద్వారా నీటిని సరఫరా చేసింది' అని మోడీ ప్రకటించా రు.

మిగతా 7లో..

## ఎస్సీవర్గీకరణకు సంపూర్ణ మద్దతు : కేటీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



ఎస్సీ వర్గీకరణ కోసం ప్రభుత్వం చేసిన ప్రకటనకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నామనీ, ప్రభుత్వం వర్గీరణ కోసం చేసే ప్రతి ప్రయత్నానికి అండగా ఉంటామని బీఆర్ఎస్ సభ్యులు కల్వకుంట్ల తారకరామారావు ప్రకటించారు. మంగళవారం శాసనసభలో ఎస్సీ వర్గీకరణపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ వర్గీకరణ కోసం పోరాడితే తమ పార్టీ అడ్డుకున్నట్టు చిత్రీకరించే ప్రయత్నాన్ని రేవంత్‌రెడ్డి చేశారని విమర్శించారు. వర్గీకరణ కోసం గాంధీభవన్ వద్ద అమరులైన ఉద్యమ కారులకు, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకుంటే తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ గుర్తించి ఆర్థిక సహాయం అందించారని గుర్తుచేశారు. 2014, 19లో అప్పటి సీఎం అసెంబ్లీలో వర్గీకరణపై తీర్మానించిన విషయాన్ని గుర్తుచేశారు. తీర్మాన కాపీని నేరుగా ప్రధాని మోడీకి అందజేశామన్నారు. సామాజిక స్వేచ్ఛ లభించకుండా.. చట్టం ద్వారా లభించే ఏ హక్కు అయినా నిరర్థకమన్న అంబేద్కర్ స్ఫూర్తితో బోధించు సమీకరించి పోరాడు అన్న ఆయన నినాదంతో మా పార్టీ ముందుకు పోయిందన్నారు.

మిగతా 8లో..

## వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలివ్వాలి

- మంత్రుల నివాసాల ముట్టడికి జేఏసీ యత్నం
- సచివాలయం ముట్టడికీ యత్నం, అరెస్టు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

జీవో 81 ప్రకారం 61 సంవత్సరాలు పూర్త యిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని వీఆర్ఏల జేఏసీ డిమాండ్ చేసింది. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ జేఏసీ మంగళవారం బంజారాహిల్స్‌లోని మంత్రుల నివాసాల ముట్టడికి పిలుపునిచ్చింది. పెద్దఎత్తున వీఆర్ఏలు హాజరై మంత్రుల నివాసాల ఎదుట బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా జేఏసీ ప్రతినిధులు మాట్లాడుతూ వీఆర్ఏలు 80 రోజుల పాటు పోరాటం చేయగా ప్రభుత్వం చర్చలు జరిపి వారసులకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
05-02-2025


# దయానంద యోగ కేంద్రంలో 108 సూర్య నమస్కారాలు..



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

రథసప్తమిని పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల దయానంద యోగ సెంటర్లో 108 సూర్య నమస్కారాలు చేశారు. యోగ గురువు, దయానంద్ యోగ సెంటర్ డైరెక్టర్ రాంచందర్ ఆధ్వర్యంలో ఈ సూర్య నమస్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు గురుపాదం, భూభాగౌడ్, అశోక్ కుమార్, మురళి, మురళి గుప్తా, శ్రీనివాస్ గుప్తా, తోట రాజశేఖర్, జగన్మోహన్, నరసయ్య పాల్గొన్నారు.

# 8న కల్చరల్ నైట్ ఫుల్ ఎంటర్టైన్మెంట్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్



న్యూ క్రియేటివ్ ఈవెంట్స్ ఆద్వర్యంలో కల్చరల్ నైట్ ఫుల్ ఎంటర్టైన్మెంట్ కార్యక్రమాన్ని సుభాష్నగర్ లోని ఎస్.ఎఫ్.ఎస్ హైస్కూల్ మైదానంలో ఈ నెల 8న నిర్వహిస్తున్నట్టు ఈవెంట్ మేనేజ్మెంట్ బృందం వెల్లడించింది. ఈ కార్యక్రమంలో డాన్స్, సింగింగ్, మిమిక్రి, వినుత్నమైన ప్రదర్శనలతో కళకారులు ఆకట్టుకోన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఈవెంట్ పాస్ కోనుగోలు చేయవలసి ఉంటుందని, అతి తక్కువ ధరకే కేవలం ఒక పాస్ మీద నలుగురు ఫ్యామిలీగా రావొచ్చని తెలిపారు. వినోదాన్ని పంచే విధంగా ఆహుతులని ఈ కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకుందని వివరించారు. మరిన్ని వివరాలకు 99081 43002, 9989021890 సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవెంట్ మేనేజ్మెంట్ క్రాంతి, చందు, ఎస్ఎఫ్ఎస్ స్కూల్ ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ జోస్ థామస్, సురేష్ గౌడ్, డాక్టర్ మద్దుకూరి సాయిబాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలో ఆస్తి పన్నులకై నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్ ను మంగళవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ..పన్నుల వసూళ్లలో వేగవంతం పెంచాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్లో జిల్లా పోలీసుల సత్తా

## 61 మంది ప్రాతినిధ్యం, 26 మెడల్స్ సొంతం

## ప్రశంస పత్రాలతో అభినందించిన ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ సింధు శర్మ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్




తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ - 2025లో నిజామాబాద్ జిల్లా పోలీసులు సత్తా చాటారు. ఇటీవల కరీంనగర్ లో జరిగిన 3వ తెలంగాణ రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ లో భాగంగా బాసర జోన్ - 2 తరపున ప్రాతినిధ్యం వహించిన నిజామాబాద్ క్రీడాకారులు సత్తా చాటారు. వివిధ క్రీడాంశాలలో 61 మంది క్రీడాకారులు ప్రాతినిధ్యం వహించి 26 మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిజామాబాద్ ఇన్చార్జి పోలీస్ కమిషనర్ సి.హెచ్.సింధు శర్మ అభినందించారు. ఈ కార్యక్రమంలో, అడిషనల్ డీ.సీ.పీ (అడ్మిన్) జి. బస్వారెడ్డి, అడిషనల్ డీ.సీ.పీ (ఏ.ఆర్) కె. రామ్ చందర్ రావ్, స్పెషల్ బ్రాంచ్ ఏ.సి.పి, శ్రీనివాస రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు హెచ్. సతీష్ (అడ్మిన్), యు. తిరుపతి (ఎమ్ టీ ఓ ), కె. శ్రీనివాస్ (వెల్ఫేర్), శేఖర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి 2రోజుల జైలు శిక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైం

మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్షణ విధించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత నెల 29న గాంధీ చౌక్ లో బి. రఘుపతి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ 1 టౌన్ నిజామాబాద్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా ముస్తాయిపురకు చెందిన ఫిరోజ్ ఖాన్ అనే వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతు పట్టుపడగా ఇతన్ని మంగళవారం న్యాయస్థానం ముందు హాజరుపరచారు. సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అతనికి 2 రోజుల జైలు శిక్ష విధించి జైలుకు తరలించారు.

# దేశానికి క్యాన్సర్ పెను సవాలుగా మారింది

## ప్రముఖ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రోహిత్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సర్వేకల్ క్యాన్సర్ దేశానికి ముఖ్యమైన ప్రజారోగ్య సవాలుగా మారనున్నదని, దీనిని నివారించడానికి ప్రభుత్వం, సామాజిక సేవా కార్యకర్తలు, కృషి చేయాలని ప్రముఖ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రోహిత్ అన్నారు. వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా దాస్ నగర్ లోని మహిళ రెసిడెన్షియల్ కాలేజ్ లో మల్లు స్వరాజ్యం మెమోరియల్ ట్రస్ట్, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన క్యాన్సర్ అవేర్నెస్ సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. క్యాన్సర్ నివారణకు ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించాలని, మందుల ధరలను నియంత్రించాలని, అప్పుడే నానాటికి పెరుగుతున్న క్యాన్సర్ ను అరికట్టవచ్చని ఆయన అన్నారు. ముందుగా గుర్తిస్తే కాన్సర్ ను జయించవచ్చు.. జెవివి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ రామ్మోహన్ రావు ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ రామ్మోహన్ రావు మాట్లాడుతూ.. తాను క్యాన్సర్ ను జయించానని, ముందుగా గుర్తించి క్యాన్సర్ వ్యాదిని అరికట్టవచ్చని ఆయన అన్నారు. మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ ప్రమాదకరంగా మారాయని, వాటిని ముందుగా గుర్తించి నివారించుకోవచ్చని, ప్రభుత్వం ఉచితంగా క్యాన్సర్ వ్యాక్సినేషన్ మహిళలకు అందించాలని ఆయన కోరారు. మల్లు స్వరాజ్యం ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ రవీంద్రనాథ్ సూరి మాట్లాడుతూ క్యాన్సర్ గురించి అవగాహన కల్పించేందుకు జిల్లాలో ఇందూరు క్యాన్సర్ ఆసుపత్రి సహకారంతో అనేక క్యాంపులు నిర్వహించామని, విద్యార్థులు అయిన మీరు గ్రామాలలో మీ తల్లిదండ్రులకు, సమాజానికి క్యాన్సర్ ప్రమాదాన్ని గురించి అవగాహన కల్పించాలని ఆయన కోరారు. కాలేజీ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరావు అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్ లో ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ ఉద్యోగుల నాయకులు కే. రామ్మోహన్ రావు, మదన్మోహన్, ఈవిల్ నారాయణ, అద్దంకి ఉషాన్, కళాశాల సిబ్బంది, అత్యధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# అభయ హస్తం కాలనీ ప్రజలపై రిటైర్డ్ టీచర్స్ ముసుగులో రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పోలీస్ అధికారులు

## వేధింపులపై చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్కు ఫిర్యాదు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





నిజామాబాద్ నగరంలోని అభయహస్తం కాలనీ ప్రజలపై రిటైర్డ్ టీచర్స్ అనే ముసుగులో రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పోలీసు అధికారులు వేధిస్తున్నారని అభయస్తం కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు గ్యారంగుల కృష్ణ, ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలోని సర్వే నంబర్ 171,172, కంటేశ్వర్ శివారులోని నాలుగు ఎకరాల పది గుంటల ప్రభుత్వ భూమిలో గత 2018 సంవత్సరం నుండి నివాసాలను ఏర్పాటు చేసుకొని జీవనం గడుపుతున్నారు. గతంలో రేవంత్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా వినతి పత్రం సమర్పించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని వాగ్దానం చేశారన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఎస్ డి ఎఫ్ నిధుల నుంచి పది లక్షలు మంజూరు చేసి కాలనీ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు అభయ హస్తం అనే పేరును నివాస ప్రాంతానికి అభయ హస్తం కాలనీ అని పేరు పెట్టుకున్నట్లు చెప్పారు. కాలనీలో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు ఐదు లక్షలు మంజూరు చేయగా, ఎస్టిమేషన్ అధికం కావడం వల్ల కాలోని ప్రజలు స్వచ్ఛందంగా చందాలు వేసుకొని ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ కు చెల్లించారని, అభయ హస్తం కాలనీని మోడల్ కాలనీగా ఏర్పాటు చేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతి పత్రం అందజేశామన్నారు. ఈ క్రమంలో పంచాయతీరాజ్ టీచర్స్ అసోసియేషన్ రిటైర్డ్ టీచర్ల ముసుగులో రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పోలీసు అధికారులు కుమ్మక్కు అయ్యి అభయ హస్తం కాలనీ ప్రజలపై వేధింపులకు పాల్పడుతున్నారని, సర్వే నంబర్ 171 లో 13ఎకరాల 35 గుంటల భూమిలో 8 ఎకరాల 5 గుంటలలో పంచాయతీ రాజ్ టీచర్లు వెంచర్ను ఏర్పాటు చేసుకున్నారని వివరించారు. మిగిలిన నాలుగు ఎకరాల 10 గుంటల ప్రభుత్వ భూమి ఉన్నదని స్వయంగా రిటైర్డ్ టీచర్లు, పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ప్రకటించారన్నారు. ఈ ప్రభుత్వ భూమిని కూడా పేదలను తరిమివేసి కబ్జా చేయాలని ఆలోచనతో రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు అక్రమ కేసులను ప్రజలపై బనాయించారని, ఈ సమస్య సివిల్ మ్యాటర్ గా కోర్టులో కొనసాగుతుందన్నారు. పంచాయతీరాజ్ టీచర్లకు సంబంధించిన 8 ఎకరాల 5 గంటల భూమిని సర్వే చేయించి వారికి హద్దులు ఏర్పాటు చేసి ఇవ్వాలని గతంలో అనేకసార్లు తమరికి విన్నవించడం జరిగిందన్నారు. వారి హద్దులను ఏర్పాటు చేసుకొని అభయ హస్తం కాలనీ ప్రజలపై వేధింపులకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, పంచాయతీరాజ్ టీచర్లకు వత్తాసు పలికే పద్ధతుల్లో నిజామాబాద్ ఏసిపి కాలనీ ప్రజలకు నాయకత్వం వహిస్తున్న నాయకులను తమ కార్యాలయానికి పిలిచి హెచ్చరిం చారు. ఇరువాదనలు వినాలని విన్నవించినప్పటికీ ఏకాపక్షంగా వారికి మద్దతు తెలపడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారం రోజుల్లో తమంతట తామే గుడిసెలు తొలగించాలని లేకపోతే కేసులు బనాయించి జైలుకు పంపుతామని హెచ్చరించారు. ఈ ఘటనపై విచారణ జరిపి అభయ హస్తం కాలనీ ప్రజలకు తగిన న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అభయస్తం కాలనీ కమిటీ సభ్యులు శ్రీధర్, మునావర్, లక్ష్మణ్, నాగిరెడ్డి, అఖిల్, నాగలక్ష్మి, విజయ, అన్నపూర్ణ, శబ్నం, సునీత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి-4 100 రిలేలో జిల్లా విద్యుత్ ఉద్యోగుల ప్రతిభ

## సిల్వర్ మెడల్ సాధించిన ఘనతలో దినేష్, గోపి, ఉత్తమ్, ఆంజనేయులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో నిజామాబాద్ జిల్లా విద్యుత్ ఉద్యోగులు మరోసారి మెరుపు మెర్పించారు. గత కొన్ని సంవత్సరాలుగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మెడల్స్ సాధిస్తూ విజయ పరంపరను కొనసాగిస్తున్న నిజామాబాద్ జిల్లా విద్యుత్ శాఖ ఉద్యోగులైన అశీలి గోపి, వాగ్మరె దినేష్, ఉత్తం సింగ్ తమదైన శైలిలో ముద్రను వేసుకున్నారు. ఇటీవల కేరళ రాష్ట్రం లోని త్రిసూర్ జిల్లా కున్నంగుళంలో జరిగిన జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ లో భాగంగా-4 100 మీటర్స్ రిలే లో తెలంగాణ రాష్ట్ర బృందం తరపున దినేష్, గోపి, ఉత్తం తోపాటు ఇదివరకు నిజామాబాద్ జిల్లా పోలీసు శాఖలో ఎస్ హెచ్ ఓ గా పనిచేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు ఈ రేస్ లో పాల్గొన్నారు. 50.63 సెకండ్లలో రేస్ పూర్తి చేసి ద్వితీయ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ అందుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన మెడల్ సర్మని కార్యక్రమంలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా మెడల్స్ అందుకున్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ శీను నాయక్ వీరిని అభినందించారు.

# రాష్ట్ర స్థాయి సీనియర్ కబడ్డీ ఛాంపియన్షిప్ కు జిల్లా జట్టు ఖరారు

## క్రీడా దుస్తులు అందజేసిన కొత్తపల్లి రవి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్




ఆదిలాబాద్ జిల్లాలో జరిగే సీనియర్ పురుషుల 'ఇంటర్ డిస్టిక్ కబడ్డీ' ఛాంపియన్ షిప్ పోటీలకు 12 మంది క్రీడాకారులను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయికి సిద్ధం చేసినట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు అంద్యాల లింగయ్య, ప్రధాన కార్యదర్శి కె. గంగాధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని భూదేవి ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీడాకారులకు కొత్తపల్లి రవి తనవంతు ప్రయత్నంగా క్రీడా దుస్తులను అందజేశారు. కొత్తపల్లి రవికి స్పోర్ట్స్ అకాడమీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అకాడమీ సభ్యులు నునుగొండ అంజయ్య, ఫిజికల్ డైరెక్టర్ జైడి రాజ్ కుమార్, నాయకుడు సంతోష్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సిద్ద రమేష్, కార్యదర్శి నేర నర్సయ్య, ఊషూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఏలేటి గంగాధర్, బద్దం నర్సారెడ్డి, ముస్కు నర్సయ్య, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు మోతె గంగారెడ్డి, చైతన్య యువజన సంఘం సభ్యులు గద్దల గంగారాం, కనకయ్య, కొమ్ముల నర్సయ్య, సంజీవ్ థామస్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ కేటాయింపుల్లో అందరికీ సమాన వాటా ఇవ్వాల్సిందే

## ఇండియా ప్రజాబందు పార్టీ జిల్లా అధ్యక్షుడు థామస్ రాజ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



కేంద్ర బడ్జెట్లో కేటాయింపుల విషయంలో అందరికీ సమాన వాట ఇవ్వాల్సిందేనని ఇండియా ప్రజాబంధు పార్టీ జిల్లా అధ్యక్షుడు థామస్ రాజకుమార్ డిమాండ్ చేశారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో మంత్రి నిర్మల సీతారామన్ తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేశారని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ.. దేశంపై ఎంతో ప్రేమను చూపిస్తున్నట్టు నటిస్తున్న నిర్మల సీతారామన్ కు భారతదేశంలో ఉన్న తెలంగాణ ప్రజలు ఆమెకు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ రాష్ట్రానికి నిధులు తెచ్చే విషయంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఆరోపించారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

టైన్స్ ఆఫ్ వార్త-బోధన్

శాసన మండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల పోలింగ్ బూత్ లను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం పరిశీలించారు. బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాలకు సంబంధించి వేర్వేరుగా ఏర్పాటుచేయాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఓటర్ల సంఖ్య గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ ప్రక్రియకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉన్న సదుపాయాలు కలెక్టర్ పరిశీలించారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా ప్రతి పోలింగ్ స్టేషన్ లో మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, స్థానిక అధికారులున్నారు.






since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

బుధవారం,
05-02-2025




# స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

- కేవలం ప్రకటనల వల్ల ఉపయోగం లేదు
- అన్ని వర్గాల జనాభా తగ్గి కేవలం ఒక వర్గం జనాభా ఎలా పెరుగుతుంది..?
- శాసనమండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కులగణనపై మంగళవారం శాసనమండలిలో జరిగిన చర్చలో ఎమ్మెల్సీ కవిత పాల్గొని మాట్లాడారు. కులగణన విషయంలో తదుపరి కార్యాచరణను ప్రభుత్వం ప్రకటిస్తుందని అందరూ భావించారని, కానీ రెండు రోజుల క్రితం కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకరుల సమావేశంలో చెప్పిన విషయాలనే ప్రకటన రూపంలో కౌన్సిల్లో చెప్పడం ద్వారా ఉపయోగమేమిటో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు రిజర్వేషన్లను పెంచిన తర్వాత ఎన్నికలు నిర్వహిస్తారా లేదా అన్నది ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీల ను, బీసీ ముస్లింల జనాభాను వేరు చేసి ప్రభుత్వం చెబుతు ందని, ఇది కేవలం జనాభాను తక్కువ చేసి చూపించాలన్న ఉద్దేశంతోనే ఇలా చేస్తున్నారని అనుమానాలు కలుగుతున్నాయ న్నారు. కాబట్టి ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన కార్యాచరణను ప్రకటించాలని ప్రతిపాదించారు. ఇంతవరకు కచ్చితంగా డేటానే లేదని ప్రభుత్వం చెప్పడం సరికాదని సూచించారు. 2011 జనాభా లెక్కలు అందుబాటులో ఉన్నాయి. అంతర్జాతీయంగా, దేశీయంగా 10 సంవత్సరాలలో సగటున 13.5 శాతం జనాభా పెరుగుతుందన్నది అంచనా... ఆ లెక్కన ఇప్పుడు తెలంగాణ జనాభా 4 కోట్ల 18 లక్షలు ఉండాలి. ప్రభుత్వం చేపట్టిన సర్వేలో ఎస్సీ ఎస్టీ బీసీల జనాభా తగ్గినట్లు, ఓసీల జనాభా కనిపిస్తుంది. అన్ని వర్గాల జనాభా తగ్గి కేవలం ఒక వర్గం జనాభా ఎలా పెరుగుతుంది అని ప్రశ్నించారు. తమ ఇళ్లకు సర్వే చేయడానికి ఎన్యుమరేటర్లు రాలేదని ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయని సభ దృష్టికి తీసుకొచ్చారు. కాబట్టి మరోసారి వారి వివరాలను సేకరించడానికి ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటుందో చెప్పాలని డిమాండ్ చేశారు.

## కాశీ దండి స్వామిజీ వారికి అరుదైన గౌరవం..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ దండి సుదర్శన ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీ కాశీ దండి స్వామిజీ వారికి అరుదైన గౌరవం దక్కింది. అఖిల భారతీయ దండి స్వామీజీల ఆధ్వర్యంలో మహా కుంభమేళ 2025 వసంత పంచమి రోజున శ్రీశ్రీశ్రీ 1008శ్రీ గోవిందాశ్రమ స్వామీజీ మహారాజ్ కాశీ వారి దివ్య అనుగ్ర ఆశీస్సులతో దండి పీఠాధిపతులతో సుదర్శన స్వామి వారికి మహంతి ఇవ్వడం జరిగింది. పీఠాధిపతి గా చేస్తూ అఖిల భారతీయ దండి స్వామీజీలు నిర్ణయం తీసుకున్నారు. ఇకనుండి స్వామీజీ శ్రీశ్రీ 1008శ్రీ సుదర్శన స్వామీజీ మహారాజ్ దండి పీఠాధిపతిగా కొనసాగనున్నారు. పీఠాధిపతిగా స్వీకరించిన స్వామి వారికి శిష్యులు భక్తులు నీరాజనాలు పట్టారు. త్వరలో బాన్సువాడ పట్టణానికి చేరుకోనున్న స్వామీజీ మహాకుంభమేళలో విస్తృత సేవలు చేసిన స్వామీజీ కల్పవాసం పూర్తి చేసుకొని ఆశ్రమానికి తిరిగి రానున్నారు.

## జాతీయస్థాయి అథ్లెటిక్స్‌లో విజయ్ పీఈటీల ప్రతిభ

### హై జంప్ లో వెంకటేష్ కు బ్రాంజ్, స్రవంతికి జావెలిన్, ట్రిపుల్ జంప్‌లో బ్రాంజ్, 5కే రన్ లో సిల్వర్ మెడల్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

జాతీయ స్థాయి మాస్టర్స్ అథెటిక్స్ చాంపియన్షిప్ లో నిజామాబాద్ జిల్లాలో కేంద్రంలోని ముబారక్ నగర్ లో గల విజయ్ హై స్కూల్ పీఈటిలు వెంకటేష్, స్రవంతి అద్భుత ప్రతిభను ప్రదర్శించారు. ఇటీవల కేరళ రాష్ట్రంలోని త్రిసూర్ జిల్లా కున్నంగుళం లో జరిగిన జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలలో 35 ఏళ్ల కేటగిరి పురుషుల విభాగంలో వెంకటేష్ హై జంప్ 1.45 మీటర్ల ఎత్తును దూకి మూడవ స్థానాన్ని దక్కించుకొని బ్రాంజ్ మెడల్ అందుకున్నాడు. అదేవిధంగా మహిళల విభాగంలో స్రవంతి 30 ఏళ్ల కేటగిరిలో ప్రాతినిధ్యం వహించింది. అయితే ముందుగా జావెలిన్ త్రోలో బ్రాంజ్ మెడల్, అనంతరం ట్రిపుల్ జంప్ లో బ్రాంజ్ మెడల్ సాధించి 5 కిలో మీటర్ల నడక పోటీలో సిల్వర్ మెడల్ సాధించింది. విజ య్ హైస్కూల్లో వ్యాయామ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వెంకటేష్, స్రవంతి తొలి ప్రయత్నం లోనే జాతీయస్థాయిలో మెరుగైన ప్రతిభను ప్రదర్శించి మెడల్ సాధించడం పట్ల పాఠశాల యాజమాన్యం నుంచి విజయ్ విద్యాసంస్థల కార్యదర్శి డాక్టర్ అమృతలత, కరస్పాండెంట్ వి. ప్రభాదేవి, అకాడమిక్ డైరెక్టర్ వసంత, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ సుజాత, ప్రిన్సిపల్ విజేత., మెడల్స్ సాధించిన వెంకటేష్, స్రవంతిలను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## ఇందూరు తిరుమలలో వైభవంగా స్వామివారి ఊరేగింపు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్



రథ సప్తమి సందర్భంగా మంగళవారం ఉదయం ఇందూరు తిరుమల గోవింద వనమాల క్షేత్రంలో సూర్యప్రభ వాహనం పై స్వామివారిని ఊరేగించారు. నిజామాబాదు రూరల్ నియోజకవర్గం పరిధిలోని నర్సింగ్ పల్లి గ్రామంలో గల ఇందూరు తిరుమల ఆలయంలో ఈ వేడుకలు వైభవంగా నిర్వహించారు. స్వామివారిని పల్లకిలో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రోహిత్ కుమారాచార్య, విజయ్ స్వామి, రాజేశ్వర్, భూంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్సు దాడి

### 6గురు పేకాటరాయుళ్లను, 5 ద్విచక్ర వాహనాలు, 4 సెల్ ఫోన్లు, రూ.21,960లు స్వాధీనం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ బృందం దాడులు నిర్వహించింది. నిజామాబాద్ ఇన్చార్జి పోలీస్ కమిషనర్ సి. హెచ్. సింధు శర్మ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఏసిపి నాగేంద్ర చారి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అంజయ్య, సీసీఎస్ సిబ్బంది ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భోజన్న తోటలో నిర్వహిస్తున్న పేకాట స్థావరం పై దాడి నిర్వహించారు. ఈ దాడిలో 6 గురు పేకాటరాయుళ్లను, 5 ద్విచక్ర వాహనాలు, 4 సెల్ ఫోన్స్, రూ.21960లు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి చర్య నిమిత్తం ఆర్మూర్ ఎస్‌హెచ్ఓ ఎస్ఐ కి అప్పగించారు.



## 5న సారంగపూర్ చక్కెర ఫ్యాక్టరీని తెరిపించాలని రైతు సదస్సు

### సదస్సును విజయవంతం చేయాలని జిల్లా కన్వీనర్ ఆకుల పాపయ్య పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఎన్సీఎస్ఎఫ్ సారంగపూర్ చక్కెర ఫ్యాక్టరీని ప్రభుత్వం తేరిపించి నడిపించాలని డిమాండ్ తో ఈనెల 5న ఉదయం 11 గంటలకు జిల్లా కేంద్రంలోని ప్రగతి నగర్ మున్నూరు కాపు కళ్యాణ మండపంలో చెరుకు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో జరిగే చెరుకు రైతుల సదస్సును విజయవంతం చేయాలని చెరుకు ఉత్పత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ ఆకుల పాపయ్య పిలుపునిచ్చారు. తెలంగాణ సహకార రంగంలో కొనసాగిన ఏకైక చక్కర ఫ్యాక్టరీ ఎన్సిఎస్ఎఫ్ సారంగపూర్ చక్కెర ఫ్యాక్టరీ ఇది నిజామాబాద్ లో నాలుగు శాసనసభ నియోజకవర్గాల పరిధిలోని 70 గ్రామాలలో ఇప్పటివరకు చెరుకు పెట్టడానికి రైతులు సిద్ధంగా ఉన్నారనీ, ఈ ఫ్యాక్టరీలో 23,000 మంది సభ్యులుగా 8000 మంది రైతులు రెగ్యులర్ గా చేరుకు సప్లై చేసే వారని, వారిని ఇందులో 6000 మంది వ్యవసాయ కూలీలకు పని దొరుకుతుందన్నారు. ఫ్యాక్టరీ తెరిస్తే పర్మినెంట్ గా 500 మందికి ఉపాధి దొరుకుతుందనీ, ఈ ఫ్యాక్టరీ 99 ఎకరాల విస్తీరంలో ఉన్న దీనినీ అమ్ముకుంటే 400 నుంచి 500 కోట్ల రూపాయలు వస్తాయని అన్నారు. దీనిని అమ్ముకుందామని కొంత మంది రాజకీయ నాయకులు కుట్రలు పన్నుతున్నారనీ వారి ఎత్తులు రైతు ఉద్యమం ముందు ఫలించలేక చతికల పడ్డారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాంత రైతులకు ఇచ్చిన మాట ప్రకారం చక్కెర ఫ్యాక్టరీలను తెరిపిస్తామని, అందుకు అసెంబ్లీలో కమిటీ వేశారని వేసిన సబ్ కమిటీ ఈ ప్రాంతంలో పర్యటించి పరిశీలించిందని తెలిపారు. కొత్త ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకునే విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తెద్దామని ఫ్యాక్టరీ తెరిపించుకోవడానికి గాను చెరుకు రైతులు అధిక సంఖ్యలో రేపు జరిగే రైతు సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## జోగిని ఒంటరి మహిళలకు ఆరు గ్యారంటీల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

### బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్/ఆర్మూర్

గతంలో గ్రామీణ ప్రాంతాల్లో ఫ్యూడల్ వ్యవస్థ సృష్టించిన జోగిని వ్యవస్థకు బలైపోయిన ఎస్సీ, బిసి మహిళలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల్లో జోగిని ఒంటరి మహిళలకు మొదటి ప్రాధాన్యతగా ఎన్నిక చేసిన అమలు చేయాలని బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత రాష్ట్ర ప్రభుత్వాఇన్ని డిమాండ్ చేశారు. ఆర్మూర్ ఆర్డీవో కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో సబ్బని లత మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న జోగిని కుటుంబాలకు గ్రామాల వారీగా ప్రత్యేకంగా గుర్తించి ప్రతి జోగిని కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పది లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో జొగిని కుటుంబ సభ్యులకు ప్రత్యేక అవకాశాలు కల్పించాలని, విద్య అర్హత లేని కుటుంబానికి స్వయం ఉపాధి కోసం జోగిని మహిళల కుటుంబాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పిన కింద 25 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు. గతంలో జోగిని మహిళలకు ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన విధంగా మిగిలి పోయిన వారికి మూడెకరాల వ్యవసాయ భూమి ఇవ్వాలని, రేషన్ కార్డు లేని కుటుంబానికి తక్షణమే మంజూరు చేసి కుటుంబానికి 35 కిలోల బియ్యం అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం జోగిని వ్యవస్థ నిర్మూలనకు నియమించిన జస్టిస్ రఘునాథ్ రావు ఏక సభ్య కమీషన్ సిఫార్సులను అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా, డివిజన్ నాయకులు విమల, ప్రమీల, శంకర్, బోజమ్మలతోపాటు నంది పేట, బీంగల్, కమ్మర్ పల్లి, మోర్తాడ్, బాల్కొండ, దొంకేశ్వర్ ఆర్మూర్ మండలాల నుంచి జోగిని ఒంటరి మహిళలు పాల్గొన్నారు.

## ఎడపల్లిలో సిపిఐ ఎంఎల్ మాజీ జిల్లా కార్యదర్శి యాదగిరి సంతాప సభ...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని సిపిఐ ఎంఎల్ ప్రజా పంతా మాస్ లైన్ మండల కమిటీ తరపున కామ్రేడ్ మాజీ జిల్లా కార్యదర్శి యాదగిరి సంతాప సభ నిర్వహించారు.రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా సంతాప సభలు10వ తేదీ వరకు జరపాలని పిలుపు మేరకు సభలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ... యాదగిరి 60సంవత్సరాలనుండి జిల్లా ఉద్యమాల్లో భూమికోసం భుక్తి కోసం పోరాటంచేసిన వ్యక్తని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో నిజాంసాగర్ నీటి కోసం ఏఎన్ఎస్ఎఫ్ పోరాటంతో పాటు వేలాదిమంది ఎకరాల భూమి పేదలకు రైతులకు గిట్టుబాటు ధర కావాలని గొంతేత్తిన వ్యక్తన్నారు. బీడీ కార్మికులకు కూలి రేట్ల కోసం, పేదలకు ఇండ్ల స్థలాల కోసం వంటి అనేక పోరాటాల్లో బాగస్వాములై జిల్లాను ఉద్యమంలో ముందు ఉండి నిలబెట్టి న కామ్రేడ్ యాదగిరి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ ఎడపల్లి, నవీపేట్ మండల కార్యదర్శి గుమ్ముల గంగాధర్, శ్రీపతి మల్లేష్,కాశరవి, హన్మాన్లు లక్ష్మణ్, గంగన్న తదితరులున్నారు.

## కేంద్ర బడ్జెట్ లో జిల్లాకు నిధులు రాబట్టడంలో ఎంపీ విఫలం

### బిజెపి కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ లో జిల్లాకు అన్యాయమే

### బహుజన లెఫ్ట్ పార్టీ అధ్యక్షురాలు సబ్బని లత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం 2025 - 26 సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్ జిల్లా అభివృద్ధికి నిధులు రాబట్టడంలో జిల్లా ఎంపీ విఫలమయ్యారని బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బిఎల్పి జిల్లా అధ్యక్షురాలు సబ్బని లత విమర్శించారు. ఆధిపత్య వర్గాల ముఖ్యంగా గుజరాత్ కార్పోరేట్ గుత్తేదారులకు కాసుల వర్షం కురిపించే విధంగా ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ను ప్రవేశపెట్టారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి తగిన మనిధులు సాధించడంలో తెలంగాణ రాష్ట్రం నుంచి ఎన్నికైన 8 మంది బిజెపి ఎంపీలు విఫలమయ్యారని ఆరోపించారు. అదేవిధంగా ఉత్తర తెలంగాణ జిల్లాల నుండి నేటికీ లక్షలాది మంది బహుజన శ్రామిక వర్గ ప్రజలకు చెందిన యువత ఉపాధి అవకాశాల కోసం గల్ఫ్ దేశాలకు వలసలు వెళ్తున్నారని దండి వెంకట్ తెలిపారు.తెలంగాణ జిల్లాల్లోని 10 లక్షల మంది బీడీ కార్మికుల సంక్షేమానికి, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో కోసం కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిధులు కేటాయికపోవడం కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు తేటతెల్లం చేసిందన్నారు. రైతాంగం, వ్యవసాయ కార్మికులకు, సంఘటిత రంగంలో పని చేస్తున్న కోట్లాదిమంది బహుజన శ్రామిక వర్గానికి, భవన నిర్మాణ కార్మికుల అభివృద్ధి కంటే కార్పోరేట్ కంపెనీలకు దేశ సంపద దోచిపెట్టే బడ్జెట్ అని విమర్శించారు.నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ లో పసుపు బోర్డు ఏర్పాటు చేసి బోర్డుకు చైర్మన్ ను నియమించిన కేంద్ర ప్రభుత్వం బోర్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేరకపోవడం ప్రభుత్వ దివాలాకోరుతం తెలుస్తుందన్నారు.హైదరాబాద్ నుంచి పూనే, ముంబైకి అదుపు రైళ్లను సాధించడంలో, నిజామాబాద్, నిర్మల్ ఆదిలాబాద్, కరీంనగర్ మెదక్ జిల్లాల నుంచి హైదరాబాద్ కు లింక్ చేస్తూ రైల్వే మార్గం ఏర్పాటు చేయాలని, నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లిలో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని సబ్బని లత డిమాండ్ చేశారు.

## అర్ధరాత్రి వరకు హెూటళ్లు నడిపిన వ్యక్తులకు ఒకరోజు జైలు శిక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాదు క్రైం



నిజామాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి వరకు షాపు షాపులు నడిపిన వ్యక్తులను న్యాయస్థానం ముందు హాజరు పరిచారు. సవేరా హెూటల్ యజమాని షేక్ అబ్బు, నివాసం హస్మి కాలనీ, మిలన్ హెూటల్ యజమాని సమీర్, నివాసం మహమ్మదీయ కాలనీ, నిజామాబాద్ లోని బోధన్ బస్టాండ్ లో స్నూకర్ షాపు యజమాని అయిన మమ్మద్ షాకీర్ హుస్సేన్, నివాసం నియర్ పోస్ట్ ఆఫీస్ నిజామాబాద్ యజమాని ఈ ముగ్గురికి ఒకరోజు జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం వెల్లడించింది.

## దోమల బెడద నుంచి కాపాడాలని గ్రామస్తుల వినతి...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఇటీవల తమ గ్రామంలో దోమల బెడద ఎక్కువైందని, దోమల వల్ల డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రభలే అవకాశాముందని దోమల బెడద నుంచి తమను కాపాడాలని బాపూనగర్ గ్రామస్తులు కోరుతున్నారు. తమ గ్రామంలో దోమల వల్ల చిన్న చిన్న పిల్లలు వ్యాధుల భారిన పడుతున్నారని,రాత్రి వేళల్లో దోమలు మరింత ఎక్కువయ్యాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్ప్రేగానీ ఫాగ్ మిషన్ ల ద్వారా దోమల నివారణ మందులను చల్లాలని మండల అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు రంజిత్, నర్సిములు, కిషోర్,రాజు తదితరులున్నారు.


TIMES OF VARTHA (05-02-2025)MADK_times of varha main (13-2).qxd 2/5/2025 6:56 AM Page 4



## ఆకాశంలో నిజామాబాద్ డాక్టర్ ప్రతిమ రాజ్ ప్రతిభ

- విమాన ప్రయాణికురాలికి అత్యవసర వైద్యం
- హార్ట్ స్ట్రోక్ బాధితురాలు అనురాధకు సీపీఆర్
- ఒకరి ప్రాణాలు కాపాడిన వైనం, పలువురి ప్రశంసలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





ఈ సృష్టిలో ప్రాణాలు పోసేది తల్లితండ్రులైతే, ప్రాణాలు కాపాడేది వైద్యులు. అందుకే మన పూర్వీకులు గ్రంథాల్లో వైద్యో నారాయణ హరి అన్నారు. అలాంటి పవిత్రమైన వైద్య వృత్తిలో కొనసాగుతూ కాసుల సంపాదనలో కొందరు వైద్యులు వృత్తికే కళంకం తెస్తున్నారు. మరోవైపు కొందరు వైద్యులు తమ అత్యవసర వైద్య సేవలతో వృత్తి గౌరవాన్ని పెంచుతున్నారు. ఇలా వైద్య వృత్తి గౌరవాన్ని పెంచుతున్న వారిలో నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మాజీ సూపరింటెండెంట్, ప్రముఖ డాక్టర్ ప్రతిమ రాజ్ ముందుంటారు. ఆమె ఎక్కడున్నా వైద్య వృత్తికే వన్నె తెస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇటీవల ఒకరోజు మధ్యహ్నం మూడున్నర గంటలకు విజయవాడ నుంచి హైదరాబాద్ వెళుతున్న ఇండియన్ ఎయిర్ లైన్స్ విమానంలో జరిగిన ఓ సంఘటననే ప్రత్యక్ష నిదర్శనం. వివరాల్లోకి వెళ్తే... మూడు రోజుల కిందట అనురాధ అనే ప్రయాణికురాలు విజయవాడ నుంచి తన స్వస్థలం అయిన హైదరా బాద్ వెళుతుంది. ప్రయాణంలో ఆమెకు గుండె పోటు వచ్చింది. దీంతో విమాన సిబ్బంది అత్యవసర వైద్యానికి అనౌన్స్ మెంట్ చేశారు. విమానంలో ఎవరైనా వైద్యులు ఉంటే, వెంటనే వచ్చి అత్యవసర వైద్య చికిత్స అందించాలని కోరారు. స్పందించిన డాక్టర్ ప్రతిమ రాజ్ అత్యవసర వైద్యం చేయడానికి ముందుకు వచ్చారు. యుద్ధ ప్రతిపాదికన సేపీఆర్ చేశారు. విమాన సిబ్బంది అందించిన మెడికల్ ఎమర్జెన్సీ కిట్, ఆక్సిజన్ పరికరాలతోపాటు తన దగ్గర ఉన్న మెడికల్ కిట్లతో వైద్యం అందించారు. అత్యవసర వైద్యానికి రోగి అనురాధ స్పందించి వెంటనే కోలుకున్నారు. శ్వాస ఇబ్బందుల నుంచి ఉపశమనం పొందారు. తిరిగి యధా స్థితికి వచ్చారు. దీంతో రోగి బంధువులు, ప్రయాణికులు, విమాన పైలట్, సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. అంతా సంతోషంతో చప్పట్లు కొట్టారు. విమానంలో ఇతర డాక్టర్లు ఉన్నప్పటికీ సకాలంలో స్పందించి అత్యవసర వైద్యం అందించిన డాక్టర్ ప్రతిమ రాజ్ కు రోగి అనురాధ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. తన ప్రాణాలు కాపాడిన డాక్టర్ ప్రతిమ రాజ్ కు జీవితాంతం రుణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలుపుకున్నారు. విమాన పైలట్, సిబ్బంది, ప్రయాణికులు డాక్టర్ ప్రతిమ రాజ్ ను అభినందించి ప్రశంసల జల్లు కురిపించారు. జీవితాంతం గుర్తుండిపోయేలా ఆమెతో ఫోటోలు దిగారు. వైద్య వృత్తికే వన్నె తెచ్చిన ప్రతిమ రాజ్ లాంటి వైద్యులు అరుదుగా ఉంటారని, ఆమెకు భగవంతుడు ఆయు ఆరోగ్యాలు ప్రసాదించి, వైద్య సేవలు అందించేలా చూడాలని దేవుణ్ణి కోరుకున్నారు. దీంతో గగనతలంలో సైతం నిజామాబాద్ ఖ్యాతి ఎగిరినట్టయింది.

## అధునాతన వైద్య పరికరాలతో మెరుగైన వైద్యం

- టచ్ ఆసుపత్రి కార్డియోలాజిస్ట్ డాక్టర్ రాజేష్ ఘుర్కుండే
- గుండె నొప్పి వ్యక్తి ప్రాణాలు కాపాడిన వైద్యులు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-





గుండె నొప్పితో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని అధునాతన వైద్య పరికరాలతో మెరుగైన వైద్యం అందించి కాపాడవచ్చునని టచ్ ఆసుపత్రి కార్డియోలాజిస్ట్ డాక్టర్ రాజేష్ ఘుర్కుండే తెలిపారు. జిల్లా కేంద్రంలోని టచ్ ఆసుపత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులు మాట్లాడుతూ, ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన క్యాథ్ ల్యాబ్ లో వైద్యులు గుండె నొప్పితో ప్రాణాపాయ స్థితిలో వచ్చిన వ్యక్తి కి వెంటనే అధునాతన వైద్య పరికరాలతో అనుభవజ్ఞులైన కార్డియోలాజిస్ట్ డాక్టర్ రాజేశ్ ఆధ్వర్యంలో మెరుగైన వైద్యం అందించి, ప్రాణాలు కాపాడమని తెలిపారు. హార్ట్ ఎటాక్ అనేది అత్యవసర వైద్య పరిస్థితి అని, ఇది సమయానికి సరైన చికిత్స అందించకపోతే ప్రాణాంతకం కావచ్చునన్నారు.హార్ట్ ఎటాక్ వచ్చిన వెంటనే ఆసుపత్రికి చేరుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు.హార్ట్ ఎటాక్ వచ్చిన రోగులలో 50 శాతం మంది ఆసుపత్రికి చేరక ముందే మరణిస్తారని, ఆసుపత్రికి చేరిన వారిలో సైతం తీవ్రమైన హార్ట్ ఎటాక్ కు 90 శాతం మరణించే ప్రమాదం ఉందని,హార్ట్ ఎటాక్ వచ్చిన వెంటనే బ్లాక్డ్ ఆర్టరీ ని తెరవడం చాలా ముఖ్యమైనదని తెలిపారు. దీని కోసం అంజియోప్లాస్టీ బ్లాక్ అయిన రక్తనాళాన్ని తెరవడం, స్టెంట్ అమరిక, ఆర్టరీ బ్లాక్ అవకుండా ఉండటానికి గోల్డెన్ అవర్ చాలా కీలకమని వివరించారు. ఛాతిలో నొప్పి వచ్చిన తర్వాత గంటలోపే ఆసుపత్రికి చేరితే, ప్రాణాలను రక్షించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. కానీ, రెండు నుండి నాలుగు గంటలకు పైగా ఆలస్యం అయితే, గుండె కండరాల శాశ్వత నష్టం ఏర్పడుతుందన్నారు. వంద శాతం బ్లాకేజ్, బ్రెయిన్ స్ట్రోక్తో తో వచ్చిన రోగి ప్రాణాలను కాపాడామని తెలిపారు. టచ్ ఆసుపత్రిలో సమయానికి వచ్చిన వంద మందికి పైగా హార్ట్ ఎటాక్ రోగులను కాపాడామన్నారు.ఇటీవల, తీవ్రమైన హార్ట్ ఎటాక్, బ్రెయిన్ స్ట్రోక్తో వచ్చిన రోగిని విజయవంతంగా చికిత్స చేశామని, ఈ రోగి ఛాతిలో నొప్పి వచ్చిన గంటలోపే ఆసుపత్రికి చేరడంతో మెరుగైన వైద్యం సేవలు అందించి, కాపాడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది డాక్టర్ రాజ్ పాల్ రావు,డాక్టర్ వికాస్, డాక్టర్ సుమన్, డాక్టర్ అత్తర్, మాటేటి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## బీసీ రాజ్యాధికార సమితి జుక్కల్ సోషల్ మీడియా ఇంచార్జి నియామకం

టైమ్స్ ఆఫ్ వార్త - పిట్లం



పిట్లం మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి కామారెడ్డి జిల్లా ఇంచార్జ్ ప్రెసిడెంట్ కుమ్మరి యాదగిరి జుక్కల్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రెసిడెంట్ అశోక్ రాజ్ ఆధ్వర్యంలో బీసీ రాజ్యాధికార సమితి జుక్కల్ నియోజకవర్గం సోషల్ మీడియా ఇంచార్జ్ ప్రెసిడెంట్ గా నీలకంఠ లోక శ్రీనివాస్ ను నియా మించిచారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జుక్కల్ నియోజక వర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ నీలకంఠ లోక శ్రీనివాస్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో పదవి బాధ్యతలు ఇచ్చిన జిల్లా ఇంచార్జ్ అధ్యక్షుడు కుమ్మరి యాదగిరికి, నియోజక వర్గ ప్రెసిడెంట్ అశోక్ రాజు కు కృతజ్ఞతలు తెలిపారు. బీసీ బంధువులందరికీ అందుబాటులో ఉంటూ బీసీ రాజ్యాధికార సమితి అమలు చేసే కార్యక్రమాలను పథకాలను పత్రికాపరంగా సమాజానికి కృషి చేస్తానని సేవలందిస్తానని వారు అన్నారు

## చెరువులో దూకి ఒకరి ఆత్మహత్య

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



భార్య భర్తల మధ్య తరచూ గొడవ జరుగుతుండడంతో, మన స్థాపానికి గురై భర్త చెరువులో పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం బిక్కనూర్ మండలం జంగంపల్లిలో జరిగింది. వివరాల్లోకి దోమకొండ మండలం లింగు పల్లి గ్రామానికి చెందిన ఉప్పు భూపతి ( 50) కులం ఒడ్డెర, తన అత్తారిల్లు ఆయన గత రెండు సంవత్సరాల నుంచి జంగం పల్లి గ్రామంలో పిల్లలతో కలిసి నివాసం ఉంటూ ఏ పని చేయకుండా ఉంటూ తాగుడుకు బానిసైన భూపతి భార్య భర్తల మధ్య గొడవలు జరగ నిన్న రాత్రి 9 గంటల సమయంలో ఇంటి నుంచి బయలుదేరి జంగంపల్లి పెద్ద చెరువులో దూకి చనిపోయాడు. ఎలాంటి పని చేయకుండా ఇంటి వద్దనే ఖాళీగా ఉండడంతో.. కుటుంబ పోషణ భారం కావడంతో మనస్థాపానికి గురై చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి ఇద్దరు అమ్మాయిలు, ఒకఅబ్బాయి,మృతుడి అన్న యాదగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై ఆంజనేయులు వివరించారు.

## పిఓఎస్ పరికరాలతో స్త్రీ నిధి రుణాల వసూలు సులభతరం

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



స్త్రీ నిధి పథకం క్రింద రుణాల మంజూరు, వసూలు ప్రక్రియ పిఓఎస్ పరికరాలతో సులభతరంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ శివాజీ, లక్షెట్టిపేట మున్సిపల్ కమీషనర్, మెప్మా పిడి మారుతి ప్రసాద్ లతో కలిసి విఓఏ, ఆర్పి, గ్రామసంఘాలకు పిఓఎస్ పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, పిఓఎస్ పరికరాలతో ఎలాంటి పొరపాట్లు లేకుండా స్త్రీ నిధి పథకం క్రింద అర్హులైన లబ్దిదారులకు రుణాల మంజూరుతో పాటు వసూలు ప్రక్రియ సులభంగా నిర్వహించవచ్చునని తెలిపారు. ఈ నేపథ్యంలో భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో విఓఏ, ఆర్పి, గ్రామసంఘాల అధ్యక్షురాలకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలోని 70 శాతం పైన రికవరీ కలిగి ఉండి, ఈ ఆర్థిక సంవత్సరంలో 20 లక్షల రూపాయల వసూలు అయిన 153 గ్రామ సంఘాలను గుర్తించడం జరిగిందని, ఈ గ్రామ సంఘాలలో రికవరీ ఎక్కువ ఉండటంతో పిఓఎస్ పరికరంతో స్త్రీ నిధికి లావాదేవీలు చేయడంపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి కిషన్, స్త్రీ నిధి జోనల్ మేనేజర్ రవికుమార్, రీజనల్ మేనేజర్ వెంకట రమణ, టిఎంసి లు పాల్గొన్నారు.

## అన్నిరకాల మందులు అందుబాటులో ఉండాలి

జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు సరిపడా అన్నిరకాల మందులను అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు సూచించారు.కలెక్టర్ ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన తనిఖీ చేశారు.కేంద్రంలో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించారు.స్థానికంగా నిర్వహిస్తున్న రక్త పరీక్షలు, రోగులకు అందిస్తున్న చికిత్సల గురించి వివరాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ప్రతి రోజు ఎంత మంది రోగులు చికిత్స కోసం ఆసుపత్రికి వస్తున్నారనే వివరాలను రిజిస్టర్లో పరిశీలించారు. గర్భిణీలకు క్రమం తప్పకుండా ఏఎన్సీ పరీక్షలు చేయాలని,అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని వైద్యులకు సూచించారు.వైద్యసేవలపై నిర్లక్ష్యం వహించరాదని, స్థానికంగా అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు షాహిస్తా ఫిర్దౌస్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సాయిబాబా ఆలయంలో చోరీ..

### హుండీని ఎత్తుకెళ్లిన దొంగలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఆలయంలో చోరీ చేసి డబ్బులతో పాటు హుండీని ఎత్తుకెళ్లిన ఘటన ఎడపల్లి మండలంలోని బాపూ నగర్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... బాపునగర్ గ్రామంలో బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారిపై గల సాయిబాబా ఆలయంలో మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడి హుండీలోని నగదు సుమారు రూ.వెయ్యి వరకు ఎత్తుకెళ్ళినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని ఆధారాలు సేకరించారు.ఆలయ నిర్వాహకుల పిర్యాదు మేరకుకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఇదిలా ఉండగా ఆలయంలో నుండి ఎత్తుకెళ్లిన హుండీని ధ్వంసం చేసి పంటపొలాల్లో పడేసి వెళ్లిపోయారని,మూడు నెలల్లో ఇది నాలుగోవ సారి అని వారు పేర్కొన్నారు. పోలీసులు నిఘా పెంచాలని కోరారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో మూడు రోజుల జైలు శిక్ష...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష పడినట్లు నవీపేట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వినయ్ తెలిపారు. నవీపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు రోజుల క్రితం నిర్వహించిన తనిఖీల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన గాంధీనగర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ కు మూడు రోజుల జైలు శిక్ష విధించారు.శ్రీనివాస్ గౌడ్ ను స్థానిక పోలీసులు కోర్టులో హాజరుపరచగా నిజామాబాద్ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ స్టేట్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ బేగం 3రోజులు జైలు శిక్ష విధించారు.మద్యం తాగి వాహనాన్ని నడపడం చట్టరీత్యా నేరమని తాగి వాహనాలు నడపరాదని ఎస్సైవినయ్ కుమార్ తెలిపారు.

## పోలీస్ స్టేట్ మీట్ షాట్ పుట్‌లో నీతా రెడ్డికి సిల్వర్ మెడల్

అభినందించిన సిఐడి ఎస్పీ మద్దిపాటి శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ లో భాగంగా షాట్ పుట్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించిన ఉమెన్ పోలీస్ కానిస్టేబుల్ ఎస్. నీత రెడ్డి ( డబ్ల్యూ పిసి 1982) ని ఖైరతాబాద్ సిఐడి ఎస్పి మద్దిపాటి శ్రీనివాస్ అభినందించారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన నీతారెడ్డి హైదరాబాదులోని క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్మెంట్ లో విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల కరీంనగర్ లో జరిగిన 3వ తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో మహిళల షాట్ పుట్ విభాగంలో 7. 62 మీటర్ల దూరం విసిరి సిల్వర్ మెడల్ సాధించడం పట్ల ఆమెను ప్రశంస పత్రం, మెడల్ అందజేసి అభినందించారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# జిఐఎస్ ఆధారిత మాస్టర్ ప్లాన్ ప్రతిపాదనలను సిద్ధం చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




జిల్లా కేంద్రమైన మంచిర్యాల మున్సిపాలిటీని ప్రభుత్వం కార్పొరేషన్ గా మార్చినందున కార్పొరేషన్ పరిధిలో మాస్టర్ ప్లాన్ రూపొందించేందుకు జిఐఎస్ ఆధారిత ప్రతిపాదనలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో టౌన్, హైదరాబాద్ కంట్రీ ప్లానింగ్ శాఖ అదనపు సంచాలకులు రమేష్ బాబు, మంచిర్యాల మున్సిపల్ కమీషనర్ శివాజీ లతో కలిసి సంబంధిత అధికారులకు మాస్టర్ ప్లాన్ ప్రతిపాదనల రూపకల్పనపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, మంచిర్యాల మున్సిపాలిటీని కార్పొరేషన్ గా నవీనకరించడం జరుగుతుందని, ఈ క్రమంలో డ్రోన్ సర్వేతో సంబంధిత వివరాలను సేకరించడం జరిగిందన్నారు. సంబంధిత శాఖలతో కార్పొరేషన్ రూపకల్పనతో పాటు నివాస ప్రాంతాలు, పారిశ్రామికంగా, వ్యాపార పరంగా అభివృద్ధి చెందే ప్రాంతాలను గుర్తించడం జరుగుతుందని, ఆయా ప్రాంతాలలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, బ్రాడ్ నెట్వర్క్, ట్రాఫిక్ ప్లానింగ్, మెడికల్, నీటి వనరులు, పరిశ్రమల స్థాపన ఇతరత్రా అంశాలకు సంబంధించిన వివరాలను సంబంధిత శాఖల నుండి సేకరించడం జరుగుతుందని తెలిపారు. డ్రోన్ సర్వే ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, బేస్మ్యాప్ రూపొందించి, సంబంధిత శాఖలతో వివరాలను సేకరించి, పరిశీలించడం జరుగుతుందని, స్టడీ మ్యాప్స్ తయారు చేసి, సంబంధిత శాఖలతో సమావేశం నిర్వహించి, ముసాయిదా మాస్టర్ ప్లాన్ రూపొందించి, ప్రభుత్వ ఆమోదం కోసం ప్రతిపాదించడం జరుగుతుందన్నారు. ఆమోదిత ముసాయిదా ప్లాన్‌ను ప్రచురించి, అభ్యంతరాలు, ఫిర్యాదులు, సలహాలు స్వీకరించడం జరుగుతుందని, తుది ప్రణాళికను నిర్ధారించి, అమలు చేసే దిశగా కృషి చేయడం జరుగు తుందని తెలిపారు. అనంతరం మాస్టర్ ప్లాన్ సంబంధించి వివరాలతో కూడిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ తో శాఖల వారిగా అందించవలసిన సమాచారం, విధులు, బాధ్యతలు, వివిధ అంశాలను వివరించారు జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వంగూరు బాగమ్మ14వ వర్ధంతి

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



భిక్కనూర్ మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన టైమ్స్ ఆఫ్ వార్త జర్నలిస్ట్ వంగూరు వెంకటేష్ కుమార్ అమ్మ వంగూరు బాగమ్మ మరణించి 14 సంవత్సరాల సందర్భంగా 14వ వర్ధంతిని జరుపుకుంటున్నారు. తండ్రి కీర్తిశేషులు, వంగూరు భూమయ్య రిటైర్ డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. గడిచిన ఆశయాలు, జ్ఞాపకాలు మనసులో ప్రతిక్షణం ప్రతి దినం మిగులుతూనే ఉన్నాయని ఎల్లప్పుడూ చిరంజీవి మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని కుటుంబ సభ్యులు ప్రార్థిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కుమారులు కీర్తిశేషులు, వంగూరు తిరుపతి కుమార్, వంగూరు రాజేష్ కుమార్, వంగూరు సంతోష్ కుమార్, మనుమరాలు భార్గవి, భానుప్రియ, భవజ్ఞ, భవిష్య, మనుమడు సాయి చరణ్, కోడలు వరలక్ష్మి, అనూష బంధుమిత్రులుపాల్గొన్నారు.

# మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జుబేర్‌కు సన్మానం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ ను నసురుల్లాబాద్ మండలం నాచుపల్లి, వర్ని మండలం జలల్ పూర్ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఇటీవల వైస్ చైర్మన్ పదవి ముగియడంతో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని పలు కాలనీలో చేసిన సేవలను కొనియాడారు. పార్టీ బలపితం కోసం మరింత కృషి చేయాలని వారు జూబెర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో జలాల్ పూర్ గ్రామానికి చెందిన నాయకులు ప్రవీణ్ యాదవ్, షేక్ ఉస్మాన్ శ్రీను సాయిలు, ఆనంద్ గౌడ్, నాచుపల్లి కి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు కేటీఆర్ సేన అధ్యక్షుడు అఫ్రోజ్, శంకర్,లక్ష్మణ్, కుర్మ గంగారాం, కీసరి అంజయ్య ,తదితరులు, పాల్గొన్నారు.

# మారు పేర్ల బాధితుల పోరాటాలకు సిఐటియు మద్దతు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




సింగరేణిలో మారుపేర్ల సమస్యతో ఉద్యోగాలు రాని కార్మికుల వారసులు గోలేటి నుండి కొత్తగూడెం వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నారని, వారి పోరాటానికి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) సంపూర్ణ మద్దతు తెలుపుతుందని యూనియన్ శ్రీరాంపూర్ బ్రాంచ్ అధ్యక్షుడు గుల్ల బాలాజీ తెలిపారు. యాత్ర మంగళవారం జిల్లాలోని సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాకు చేరుకున్న సందర్భంగా వారికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ, ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా శ్రీరాంపూర్ జిఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, ఏరియా జిఎం కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా బాలాజీ మాట్లాడుతూ, గతంలో అన్ని కార్మిక సంఘాలు కలిసి ఆర్ఎల్సి వద్ద యాజమాన్యంతో మారుపేర్ల సమస్యపై ఉత్తర్వులు విడుదల చేస్తామని ఒప్పందం చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు యాజమాన్యం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఆరోపించారు. కోల్ బెల్ట్ ప్రాంతంలో ఇటీవల జరిగిన ప్రతి ఎన్నికల్లో యూనియన్లతో పాటు రాజకీయ పార్టీలు సైతం మారు పేర్ల సమస్యను పరిష్కరిస్తామని మేనిఫెస్టో లో సైతం పొందుపరిచినప్పటికి తీరా గెలిచాక వారి సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మారు పేర్ల సమస్యతో ఉద్యోగం రాని వారసుల వయస్సు పెరుగుతూ, ఉద్యోగం రాక, ఆర్థిక చాలా ఇబ్బందులు పడుతున్నారని, వారిలో ఒక యువకుడు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి, వెంటనే మారు పేర్ల సమస్యను పరిష్కరించి, ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మారు పేర్ల బాధితులు తోపాటు యూనియన్ ఏరియా నాయకులు వెంగళ శ్రీనివాస్, కస్తూరి చంద్రశేఖర్, శైల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, సిరికొండ శ్రీనివాస్, నవీన్ లు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు

### గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మి

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



బిక్కనూర్ మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మి తెలిపారు. మంగళవారం గ్రామంలోని పలు ప్రాంతాల్లో పైప్ లైన్ లీకేజీలు మరమ్మతు పన్నులను చేపట్టినట్టు ఆమె తెలిపారు. గ్రామంలో ఎక్కడైనా నీటి సమస్య ఉన్న ప్రజలు వెంటనే గ్రామపంచాయతీ ఈవో దృష్టికి తీసుకురావాలని సూచించారు. సిబ్బంది ఎల్క భూపాల్, కొయ్యల రవి, రాధా పోచయ్య ఉన్నారు.

# భూంపల్లి శివాలయానికి ఆస్ట్రేలియాలో విరాళాలు

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామంలోని అంబరీశ్వరుని గుట్టపై నిర్మిస్తున్న శివాలయానికి ఆస్ట్రేలియాలో భక్తులు ఆకుల మణితేజ, ఆకుల రాగవైష్ణవి విరాళాలు ఇచ్చినట్లు మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు తెలిపారు.

# దహన సంస్కారాల కోసం వెళ్లి అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా

### పెద్ద మల్లారెడ్డిలో ఘటన పలువురికి గాయాలు





టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

భిక్కనూరు మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన పద్మశాలి కులస్తుడు అయిన చింతల నర్సయ్య చనిపోయినాడు, అతని అంత్యక్రియ గురించి కాచాపూర్ గ్రామం చెందిన ఎనిమిది మంది ట్రాక్టర్ TS-17-A-4013 పెద్ద మల్లారెడ్డి లోని బంజే భూమయ్య కట్టల మిల్లుకు కట్టెల గురించి వెళ్ళి, కట్టెలు తీసుకొని తిరిగి వస్తుండగా పెద్ద మల్లారెడ్డి బీరప్ప గుడి సమీపంలో వేప చెట్ల పక్కన గా రోడ్డు వద్దకు చేరుకోగానే బండి నడుపుతున్న ట్రాక్టర్ డ్రైవర్ మోతే శేకర్ రెడ్డి, కాచాపూర్ సడన్ బ్రేక్ వేయటముతో ట్రాక్టర్ బోల్తా పడి ట్రాక్టర్ మీద ఉన్న ఫిరంగి రాజు, బండార్ రాజయ్య కొండ మడుగు రాజయ్య, బండారి నర్సింలు, బండారి నాగరాజు, బండారి రాజేందర్, ఇరుకోడి నరసింహులు, కొండమడుగు లింగంకు గాయాల కాగా, వెంటనే స్థానికులు వారిని చికిత్స గురించి ప్రభుత్వ ఆసుపత్రి కామారెడ్డికి తరలించినారు, ఫిరంగి రాజు భార్య హేమలత గ్రామం కాచాపూర్ గారు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించటం జరిగినది.

# నేటి నుండి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామశివారులో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో నేటి నుండి స్వామి వారి జాతర బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయని ఆలయ ఈవో వేణు ఓప్రకటనలో తెలిపారు. నేటి నుండి ఈ నెల 13 వరకు బ్రహ్మోత్సవాల్లో భాగంగా పలు కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు అధ్యయన ఉత్సవం, ద్రవిడ ప్రబంధ పారాయణం నిర్వహించడం జరుగుతుందని, 8,9వ తేదీలలో శాల ప్రతిష్ట, వాస్తు హెూమం, ధ్వజారోహణం యజ్ఞం నిర్వహించడం జరుగుతుందన్నారు. 10వ తేదీన ఉదయం యజ్ఞం, బలిహరణం, సాయంత్రం స్వామి వారి కళ్యాణ మహోత్సవం కలదని,అలాగే 11వ తేదీన బలిహరణం, మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతాయన్నారు.12వ తేదీన సాయంత్రం స్వామివారి రథోత్సవం అలాగే 13వ తేదీన చక్రతీర్థం జాతరతో పాటు సాయంత్రం కుస్తీ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.జాతర బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ ప్రాంగణంలో అన్ని అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా నలుమూలల నుండి భక్తులు విచ్చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు , మాజీ ఎంపీటీసీ శ్రావణి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

హైదరాబాదులోని ఈసీఐఎల్ ఎక్స్ రోడ్ లక్ష్మీ కన్వెన్షన్ లో శ్రీ వీరభద్ర పద్మజ (ట్రాన్స్పోర్ట్ అధినేత బాన్సువాడ) ల పుత్రుడు అనూష్ వెడ్స్ భావన వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి (కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాన్సువాడ) మాజీ ఎమ్మెల్యే, ఏనుగు మంజుల రెడ్డి, ఏనుగు నిఖిల్ రెడ్డి కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రతాప్ సింగ్ రాథోడ్, నందు పటేల్, నరేష్ రాథోడ్, నసుల్లాబాద్ సాయా గౌడ్, పోతంగల్ మాజీ ఎంపీటీసీతరుణ్, రామకృష్ణారెడ్డి తో కలిసి ఈ వివాహంలో పాల్గొన్న బోర్లం గ్రామం మాజీ ఎంపీటీసీ సభ్యురాలు పెద్ద పట్లోళ్ల శ్రావణి దేవేందర్ రెడ్డి, బోర్లం జామ మస్జిద్ సెక్రెటరీ సయ్యద్ మంజూర్, ఆర్కె ,బాన్సువాడ నియోజకవర్గంలోని వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

# శ్రీ కోట దుర్గమ్మ ఆలయంలో అన్న ప్రసాద వితరణ మహోత్సవం..


టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కోటగల్లి ప్రాంతంలో కొలువుదీరిన శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో మంగళవారం పద్మ రాజమణి కాశీరాం, పద్మ లావణ్య నరేష్ ల ఆర్థిక సౌజన్యంతో మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ మహోత్సవం చేపట్టారు. అంతకుముందు అమ్మను అందంగా అలంకరించి దీప, ధూప, నైవేద్యాలు సమర్పించి హారతులు ఇచ్చారు. సామూహిక కుంకుమార్చన చేపట్టారు. సాయంత్రం పల్లకి సేవ, రాత్రికి భజన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోట దుర్గమ్మ ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పత్తి శ్రీకాంత్, అధ్యక్షుడు ఉప్పరి లింగం, శ్రీనివాస్, కోటగిరి రవికుమార్, బాసం కాశీరాం, తోపాటు ఆలయ కమిటీ ప్రతినిధులు, మాతాస్వాములు, కాలనీవాసులు, అమ్మవారి భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఖమ్మం నేత్రనిధికి నేత్రాలు బహూకరణ..

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



పాతర్లపాడు కంచుమర్తి నరసయ్య నేత్రాలను ఖమ్మం నేత్రనిధికి బహుకరించిన సందర్భంగా నేత్రడివారు వారి కుటుంబానికి సమర్పించిన సర్టిఫికెట్ మెమెంటో.కార్యక్రమంలో గ్రామ పెద్దలు సామినేని అప్పారావు, నున్న వెంకటేశ్వరరావు, చెరుకూరి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (05-02-2025)MADK_times of varha main (13-2).qxd 2/5/2025 6:56 AM Page 6



# అర్హులకు పరిహారం అందేలా చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

మంచిర్యాల వరంగల్, ఖమ్మం, విజయవాడ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోయిన బాధితుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి జాబితా ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, ఆర్బిట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మొదటి జాబితాలో పరిహారం అందని అర్హత గల వారు సంబంధిత పత్రాలు, బ్యాంక్ పాస్ పుస్తకాలతో సంప్రదించినట్లయితే రికార్డులు పరిశీలించి, సరిగ్గా ఉన్నట్లు నిర్ధారణ జరిగితే



సంబంధిత లబ్దిదారుల నుండి అక్విటెన్సీ తీసుకొని, నిర్దేశిత ధరల ప్రకారం పరిహారం చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని యాపల్ ప్రాంతంలో జాతీయ రహదారిపై తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా పట్టణ పోలీస్ సిబ్బంది, జాతీయ రహదారి సిబ్బంది మంగళవారం రోడ్డు ప్రమాదాలు నివారణకు చర్యలు చేపట్టారు. మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, జాతీయ రహదారి అధికారులతో కలిసి



సమీక్ష జరిపి, రోడ్డు ప్రమాదం జరగడానికి గల కారణాలను గుర్తించి, రోడ్డు ప్రమాద నివారణ చర్యల్లో భాగంగా జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న రైలింగ్ లను పూర్తిగా మూసి వేశారు. గత సంవత్సరంలో ఈ రైలింగ్ ల మధ్య గల సందుల గుండా ప్రజలు రోడ్డు దాటడం వలన, ఇతర కారణాల వలన ప్రమాదాలు జరిగి, నలుగురు మరణించగా, ఇద్దరు తీవ్ర గాయాల పాలయ్యారని, రైలింగ్ సందులు మూసివేయడంతో ప్రమాదాలను కొంత మేరకు నివారించవచ్చునని వారు తెలిపారు.

## కల్యాణ లక్ష్మి డబ్బులు స్వాహా చేసిన వీఆర్ఏ..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలం వీరాపూర్ గ్రామానికి చెందిన సాంబయ్య కూతురు వివాహం డిసెంబర్ 12, 2024న జరిగింది. కళ్యాణ లక్ష్మి కోసం అప్లై చేద్దామని వెళ్లగా అప్పటికే సాంబయ్య భార్య పేరు పై కల్యాణ లక్ష్మి మంజూరైనట్లు ఉండడంతో తాసిల్దార్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. వీఆర్ఏ గణేష్ తప్పుడు పత్రాలు సృష్టించి 2019లో డబ్బులు స్వాహా చేసినట్లు గుర్తించారు. వారిపై చర్యలు తీసుకొని కళ్యాణ లక్ష్మి డబ్బులు ఇప్పించాలని బాధితులు మంగళవారం కోరుతున్నారు.

## రోడ్డుకు అడ్డంగా పడిన చెట్లను తొలగించిన పంచాయతీ సిబ్బంది.


టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ కార్యదర్శి బి. చిరంజీవి ఆధ్వర్యంలో ఖమ్మం, బోనకల్ ప్రధాన రహదారిపై నాగులవంచ వద్ద పడిన పెద్ద చెట్టును తొలగించినారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు రోడ్డు ప్రక్కన నిప్పు అంటించగా రోడ్డు ప్రక్కన ఉన్నటువంటి పెద్ద చెట్లు రోడ్డుపై పడిపోవటంతో ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడటంతో గ్రామపంచాయతీ సిబ్బంది వచ్చి రోడ్డుపై పడిన చెట్లను తొలగించారు .పలుకార్యక్రమాల్లోపంచాయతీ సిబ్బంది చురుకుగా రాత్రి , పగులు అనే తేడా లేకుండా పాల్గొనడంపై పలువురు అభినందించారు.

## కంచుమర్తికి శ్రద్ధాంజలి ఘటించిన కొండ బాల

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



పాతర్లపాడు వాస్తవ్యులు కంచుమర్తి నరసయ్య కి మాజీ కార్పొరేషన్ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు శ్రద్ధాంజలి ఘటించినారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు సామినేని అప్పారావు, నున్న వెంకటేశ్వరరావు, చెరుకూరి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## డప్పు చేత పట్టుకుని ప్రతి మాదిగ బిడ్డ రావాలి..

**ఎమ్మార్పీఎస్ మండలమాజీ అధ్యక్షులు గుండ్ల రాంబాబు మాదిగ**

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

లక్షల డప్పులు ,వేల గొంతులు వాల్ పోస్టర్ను చిన్నమండవ గ్రామంలో మాదిగలు ఆవిష్కరించారు. ఫిబ్రవరి 7న నిర్వహించే లక్షల డప్పులు వేల గొంతులుభారీ సంస్కృతి ప్రదర్శన ర్యాలీని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షులు గుండ్ల రాంబాబు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు అమలు చేయాలని తీర్పు ఇచ్చిన కూడా ఇంతవరకు అమలు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. కృష్ణ మాదిగ పిలుపుమేరకు లక్షల డప్పులు వేల గొంతులు లో ప్రతి ఒక్క మాదిగ బిడ్డ ఇంటికి తాళం వేసి డప్పును చేత పట్టుకొని రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పుల్లారావు, నాగరాజు, కిషోర్, వెంకయ్య, సీతారాములు, అంజయ్య,అనిల్,జి.నాగరాజు ,యాకోబు ,జినాగరాజు,నరసయ్య, విజయ్ శేకర్, రామకృష్ణ ,రెబ్బమ్మ, బేబీ రాణి, విజయ్ బాబు , కృష్ణ , సైదమ్మ, జయమ్మ, అంజమ్మ మహేష్ , గోపి , రాజు మురళి , ఇమ్మనెయులు ,గణేశ్ పాల్గొన్నారు.



# పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని సమీపంలో ముదిరాజ్ ల కుల ఆరాధ్య దైవం పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి మంగళవారం భూమి పూజ నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు నెల్లి రాజలింగు, గరిగే సుమన్ ముదిరాజ్, కొలిపాక సదానందం లు మాట్లాడుతూ, ముదిరాజ్ కులస్తులు ఏ కార్యక్రమం నిర్వహించిన కుల ఆరాధ్య దైవంగా భావించే పెద్దమ్మ తల్లి ఆశీర్వాదం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పెద్దమ్మ తల్లి ఆలయాలు నిర్మించుకోవాలని, భవిష్యత్ లో ప్రభుత్వం సైతం అన్ని గ్రామాల్లో పెద్దమ్మ తల్లి ఆలయాలు అధికారికంగా నిర్మించాలని కోరారు. పెద్దమ్మ తల్లి ఆలయాలు ఐక్యమత్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని, జాతి ఐక్యత అభివృద్ధి కోసం పాటు పడతాయని తెలిపారు. ఈ ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ సహాయ సహకారాలు అందించి తోడ్పడాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల పెద్దలు కొమురయ్య, పిల్లి మల్లయ్య, కుందాల ఓదెలు, అంకం రాములు, భీమరి సదానందం, చెప్పాల రమేష్,



బండారి కనకయ్య, పిల్లి మల్లేష్, బండారి రమేష్, పూలు కుమార్ స్వామి, పిల్లి శ్రీనివాస్, నెల్లి వీరన్న లు పాల్గొన్నారు.

## తెలంగాణ వైద్య, ప్రజా ఆరోగ్య ఉద్యోగుల సంఘం హెచ్1 ఆధ్వర్యంలో డైరీ బహుకరణ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



తెలంగాణ వైద్య ప్రజా ఆరోగ్య ఉద్యోగుల సంఘం హెచ్1 (ఐ ఎన్ టి యు సి) యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్ కి యూనియన్ డైరీ నీ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పువాళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు తోడు ఉంటుందని, ఆరోగ్య శాఖలో ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు అందే విధంగా కృషి చేయాలని విధుల పట్ల ఉద్యోగులంతా కలిసికట్టుగా పనిచేసి జిల్లాకు మరియు రాష్ట్రానికి దేశంలో మంచి పేరు తీసుకురావాలి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వి కృష్ణా రావు,సెక్రటరీ సందీప్,వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, నిర్మలా జ్యోతి ,ట్రెజరర్ శివ,జ్యోతిరత్న, రాజ్యలక్ష్మి ,రామకృష్ణ, వలి తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణిలకు వ్యాయామాలపై అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



నాగులవంచ పల్లె దవాఖానానందు గర్భిణి ల కు మందులు, యోగా, ధ్యానంతో పాటు కొన్ని వ్యాయామాలపై అవగాహన కల్పించారు . సోమవారం ఇటువంటి కార్యక్రమాన్నిగర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నాగులవంచ పల్లె దవాఖానాసబ్ సెంటర్ డాక్టర్ వేణుమాధవ్ కోరినారు కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి రత్నం ఏఎన్ఎంలు సుజాత ,నర్సమ్మ, ఆయాలు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షునికి ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



భారతీయ జనతా పార్టీ నూతన జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ను బిజెపి మండల, పట్టణ నాయకులు మంగళవారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో గల ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు గిర్నేని జనార్ధన్ మాట్లాడుతూ, వెంకటేశ్వర గౌడ్ నాయకత్వంలో జిల్లాలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు దేవరనేని సంజీవరావు, డివి దీక్షితులు లు పాల్గొన్నారు.

## ఉపకార వేతనాల దరఖాస్తు గడువు పొడిగింపు

**జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి నీరటి రాజేశ్వరి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

విద్యా సంవత్సరానికి సంబంధించి పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల కొరకు దరఖాస్తు గడువును మార్చి 31, 2025 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమాధికారి నీరటి రాజేశ్వరి మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, మైనార్టీ విద్యార్థులు ఈ-పాస్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించడం జరిగిందని, అర్హత గల వారు నూతన, రెన్యువల్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మైనార్టీ విద్యార్థినీ, విద్యార్థులు గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని, సంబంధిత కళాశాలల యాజమాన్యాలు అర్హత కలిగిన విద్యార్థులచే నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకునేలా పర్యవేక్షించాలని తెలిపారు.

## తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసులు..!

హైదరాబాద్ : ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. ఆయనకు షోకాజ్ నోటీసులు పంపాలని క్రమశిక్షణ కమిటీ నిర్ణయించింది. మల్లన్న ఓ వర్గాన్ని తీవ్రంగా దూషించారని, సొంత పార్టీపైనే విమర్శలు చేస్తున్నారని నాయకులు, కార్యకర్తలు ఫిర్యాదులు చేస్తున్న నేపథ్యంలో హైకమాండ్ ఈ నిర్ణయం తీసుకుంది.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
05-02-2025


## అంగరంగ వైభవం గా శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామివారి 54వ వార్షిక బ్రహ్మోత్సవం వేడుకలు...



### ప్రత్యేక పూజలు చేసిన జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కుత్బుల్లాపూర్ జనసేన పార్టీ ఇంచార్జి నందగిరి సతీష్ ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ సర్కిల్ జగద్గిరిగుట్ట పై కొలువై ఉన్న శ్రీ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు కలియుగ ఇష్ట దైవమైన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామివారి 54వ వార్షిక బ్రహ్మోత్సవం, శ్రీ స్వామి వారి తిరు కళ్యాణోత్సవమునకు ముఖ్యఅతిథులుగా కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సాగర్ పాల్గొని శ్రీ స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం, తిలకించి ప్రత్యేక పూజలలో కుత్బుల్లాపూర్ , కూకట్పల్లి జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు

## పొదుపు సంఘాలపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఏపిఎం సురేంద్రబాబు



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలో లక్ష్మీపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం లక్ష్మీపురం సెక్టార్ పరిధిలో గల తూటికుంట్ల, గోవిందపురం (ఎల్), గార్లపాడు, రామాపురం, రాపల్లి, గ్రామాల వి ఏ ఓ లు, వివో లు, తో ఎపియం కట్ట సురేంద్రబాబు సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఇందిరా మహిళా డైరీ సభ్యత్యాల గురించి, వాటా ధనాల వసూళ్లపై సమీక్ష నిర్వహించి,పలు సూచనలు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో సి.సి శ్రీనివాస్, వి ఏ ఓ లు, వి వో లు , తదితరులు పాల్గొన్నారు

## రైతు బీమా లబ్ధిదారుల వివరాలను త్వరగా స్వీకరించాలి

### జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల కేంద్రంలో ని రైతు వేదిక లో మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య ,మండల వ్యవసాయ అధికారి,వ్యవసాయ విస్తరణ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిచారు.ప్రస్తుతం యాసంగి లో జరుగుతున్నటువంటి డిజిటల్ క్రాప్ సర్వే గురించి దిశా నిర్దేశం చేశారు.క్షేత్ర స్థాయిలో నిర్వహించే డిజిటల్ పంట సర్వేని పారదర్శకంగా నిర్వహించాలని, అలాగే సర్వే నిర్వహిస్తున్నపుడు ఎదురయ్యే సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని సూచించారు.డిజిటల్ పంట సర్వే చేపట్టడం ద్వారా పంట లెక్కలు ఖచ్చితత్వం, ఎరువుల సరఫరా,కొనుగోళ్లు మరియు మార్కెటింగ్ వంటి ముందస్తు ప్రణాళికలు కొరకు ఉపయోగపడుతుంది.ఆదే విధంగా పీఎం కిసాన్ పథకంకి సంబంధించి ఈ-కెవైసి, ఆధార్ సీడింగ్ మరియు ఫిసికల్ వేరిఫికేషన్ పెండింగ్ రైతుల వివరాలు ఆన్లైన్ త్వరితగతిన పూర్తి చేయాలి అని చెప్పారు.రైతు భీమా లబ్ధిదారులకు సంబంధించిన వివరాలను త్వరగా సేకరించి ఆన్లైన్ లో నమోదు చేయాలి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు బంధం రజిత, పండగ అనూష, మరీదు త్రివేణి, గోగుల హరికృష్ణ, షేక్ హుస్సేన్ సాహెబ్ మరియు నాగినేని నాగసాయి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోలీస్ హ్యాండ్ బాల్ పోటీల్లో అత్యున్నత ప్రతిభ కనపర్చిన

### కానిస్టేబుల్ సురేష్ బాబును అభినందించిన పోలీస్ కమిషనర్

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం



రాష్ట్రస్థాయి పోలీస్ హ్యాండ్ బాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కానిస్టేబుల్ ను మంగళవారం కమీషనర్ అభినందన. మండల పరిధిలోనారాయణపురం.గ్రామానికి చెందిన కోట సురేష్ బాబు,ను ఖమ్మంలో ఏఆర్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు ప్రస్తుతం డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఎస్కార్ట్ వేహికిల్ డ్రైవింగ్ విధులు నిర్వహిస్తున్నాడు. పోలీసులకు రాష్ట్ర స్థాయిలో జరిగిన హ్యాండ్ బాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రత్యేకంగా అభినందించారు సురేష్ బాబు హ్యాండ్ వాల్ పోటీల్లో ప్రతిభ కనబరచిన పట్ల తోటి పోలీస్ సిబ్బంది గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు

# బీసీలకు 42 శాతం సీట్లు

మొదటి పేజీ తరువాయి)..

'2011 జనగణన ప్రకారం రాష్ట్రంలో 3,50,03,674 మంది జనాభా ఉంటే.. వీళ్లు (బీఆర్ఎస్) చేపట్టిన ఇంటెన్సివ్ హౌస్ హోల్డ్ సర్వే ప్రకారం 3,68,76,544గా తేలింది. ఇదే డాక్యుమెంట్‌లోని పేజీ నంబర్ 33లో ఓసీలు 21 శాతంగా ఉ న్నారు. కానీ, మా సర్వేలో ఓసీల శాతం పెరిగిందంటున్నారు. పాయల్ శంకర్ మంచోడే. కానీ, వెనుక ఉన్నోళ్లు (బీఆర్ఎస్) ఏది చెబితే అది వింటున్నట్లున్నారు? వాళ్ల లెక్క ప్రకారం.. బీసీలు 1,85,61,856 మంది అంటే... 51 శాతం. ఓసీలు 78,12,858 మంది అంటే 21 శాతం. ఎస్సీలు 63,60,158 మంది అంటే 18 శాతం. ఎస్టీలు 36,02,288 మంది అంటే 10 శాతం. మా ప్రభుత్వ లెక్కల ప్రకారం.. బీసీ జనాభా 56.33 శాతం. అంటే ఈ రోజు బీసీలు పెరిగారా? తగ్గారా? ఓసీలను వాళ్లు 21 శాతంగా చూపిస్తే.. మా సర్వేలో 15.79 శాతంగా తేలింది. ఓసీలు పెరిగినట్లా? బీసీలు పెరిగినట్లు వాస్తవాలను తెచ్చి సభలో పెట్టాం" అని సీఎం అన్నారు.

### సభను తప్పుదోవ పట్టిస్తున్నారు..

గత బీఆర్ఎస్ ప్రభుత్వ సర్వే డాక్యుమెంట్‌లో నాలుగు కేటగిరీలనే చూపించారని, ముస్లిం మైనారిటీలను చూపించలేదని సీఎం రేవంత్ తెలిపారు. "సభను తప్పుదోవ పట్టిస్తే ఎలా? వారి డాక్యుమెంట్ అధికారికమా? కాదా? అనేది అక్కడ మంత్రులుగా పని చేసినవారుచెప్పాలి. మా సర్వేలో చెప్పిన సమాచారాన్ని మొత్తం మేము ఓన్ చేసుకుంటున్నాం. వంద శాతం ఈ సర్వేను మేము బాధ్యతగా తీసుకుంటున్నాం" అని సీఎం చెప్పారు. ఇంత సమగ్రంగా ప్రభుత్వం సర్వే చేస్తే..



మాజీ సీఎం కేసీఆర్, ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావు, పద్మారావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, ఎంపీ డీకే అరుణ వివరాలు ఇవ్వలేదని ముఖ్యమంత్రి తప్పుబట్టారు. పైగా తప్పుడు లెక్కలు తెచ్చి సభను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. "1931 మాత్రమే కాదు.. ప్రతి పదేళ్లకోసారి జనగణన చేశారు. 2014లో నరేంద్రమోదీ ప్రధాని అయ్యాక 2021కు సంబంధించిన జనగణన చేపట్టడం లేదు. బలహీన వర్గాలకు హక్కులు ఇవ్వడం బీజేపీకి ఇష్టం లేదు. స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్లలో ఎప్పుడూ ఆగని జనగణనను ఎందుకు ఆపారు? అందుకే జనగణన చేపట్టాలని, అందులో కులగణనను కూడా చేపట్టాలంటూ మా పార్టీ నేత రాహుల్‌గాంధీ ప్రధానిని డిమాండ్ చేశారు. దానికి సమాధానం లేదు. వీళ్లు(బీఆర్ఎస్) సమగ్ర కుటుంబ సర్వే చేసి, ఒకే ఒక కుటుంబం దానిని దాచి పెట్టుకుంది. ఈ డాక్యుమెంటును బయటి గ్రూపుల్లో సర్క్యులేట్ చేస్తున్నారు. మంత్రివర్గ సమావేశంలో పెట్టి ఎందుకు ఆమోదించలేదు? శాసనసభలో ఎందుకు ప్రవేశపెట్టలేదు? ఎందుకు బయట పెట్టలేదు?" అని సీఎం ప్రశ్నించారు.

### మాది అధికారిక డాక్యుమెంట్..

2011 జనాభా లెక్కలు తప్పు.. ఎక్కడా అధికారిక లెక్కలు లేవని ముఖ్యమంత్రి తెలిపారు. 2024లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ సర్వే మాత్రమే అధికారిక డాక్యుమెంట్ అని, ఇంతకుమించి అధికారిక డాక్యుమెంట్ లేదని స్పష్టం చేశారు. "2011 జనాభా లెక్కల ప్రకారం.. రాష్ట్రంలో 3,50,03,674 మంది జనాభా ఉ ంది. ఈ రోజు 3.70 లక్షలకు పైగా జనాభా ఉంది. ఇంకా ఎక్కడా అధికారిక లెక్కలు లేవు. ఎవరైనా చెబితే అవి ఊహించినవే. సామాజిక న్యాయం చేయాలనే ఉక్కు సంకల్పంతో ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు సహకరించండి. అర్థం పర్థం లేని కాగితాలు తెచ్చి, సభను తప్పుదోవ పట్టించవద్దు. సర్వేలో పాల్గొననివారు ఈ సభలోనే ఉన్నారు. ఇప్పటికైనా వారు వివరాలు ఇవ్వాలని కోరుతున్నా" అని రేవంత్ అన్నారు. హిందువులు, ముస్లింలలో బలహీన వర్గాలవారు 50 శాతానికి పైగా ఉన్నారని మొదటి నుంచి చర్చించుకుంటున్నామని, కానీ.. దీనికి ఒక సహేతుకత, పారదర్శకమైన పాలసీ డాక్యుమెంట్ లేదని పేర్కొన్నారు. ఈ దేశాన్ని బ్రిటిషవాళ్లు పరిపాలించినప్పుడు 1931లో కుల గణనను చేపట్టారు తప్ప... జనాభా లెక్కల సందర్భాల్లో కుల గణన జరగలేదన్నారు. ఎస్సీ, ఎస్టీల వివరాలను మాత్రమే పొందుపర్చారు తప్ప... బలహీనవర్గాల వివరాలను పొందుపరచలేదని తెలిపారు. దీంతో బీసీల లెక్క లేకపోవడం వారికి ఒక బాధగా, హక్కులను కాలరాస్తున్నట్లుగా మిగిలిపోయిందన్నారు.

## పార్టీ ఫిరాయించిన ఎంఎల్ఎలకు నోటీసులు



మొదటి పేజీ తరువాయి)..

ఎం ఎల్ఎలపై నాలుగు నెలల్లో చర్యలు తీసుకోవాలని హై కోర్టు ఆదేశించినప్పటికీ ఈ వ్యవహారం ముందుకు జరగలేదు. దీంతో బిఆర్ ఎస్ పార్టీ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. మొదట తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి, దానం నాగేం దర్‌పై అనర్హత వేటు వేయాలని బిఆర్ఎస్ పిటిషన్ వేసింది. ఆ తరువాత మరో ఏడుగురు ఎంఎల్ఎలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కాలే యాదయ్య, టి.ప్రకాశ్ గౌడ్, అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, ఎం.సంజయ్ కుమార్‌లపై అనర్హత వేటు వేయాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను పాడి కౌశిక్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌తో జత చేసి విచారణ జరుపుతామని సుప్రీంకోర్టు తెలిపింది. ఈ కేసు విచారణను సుప్రీం కోర్టు ఈనెల 10వ తేదీకి వాయిదా వేసింది. ఓ వైపు కోర్టులో విచారణ జరుగుతుండగానే.. పార్టీ మారిన ఎంఎల్ఎలపై అనర్హత వేటు వేయాలని బిఆర్ఎస్ స్పీకర్‌ను కూడా కోరింది. దీనిపై స్పందించిన స్పీకర్..

పార్టీ ఫిరాయించిన ఎంఎల్ఎలకు నోటీసులు ఇచ్చారు.పార్టీ ఫిరాయింపుల వ్యవహారంపై ఈ నెల 10వ తేదీన సుప్రీంకోర్టు మరోసారి విచారణ జరపబోతున్న నేపథ్యంలో ఆ లోపు ఎంఎల్ఎలు అసెంబ్లీ కార్యదర్శి నోటీసుపై వివరణ ఇస్తారా లేదా..? అనేది తెలియాల్సి ఉంది. గడువు కోరితే ఆ గడువు ఎప్పటి వరకు ఉండనున్నది..?

## ఎస్సీవర్గీకరణకు సంపూర్ణ మద్దతు : కేటీఆర్



మొదటి పేజీ తరువాయి)..

వర్గీకరణ కోసం సుప్రీంకోర్టులో దేశంలోని ప్రముఖ న్యాయనిపుణులను పెట్టి కేసు వాదించామన్నారు. సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా అవకాశాలు ఉండాలని జస్టిస్ షమీం అక్తర్ నివేదిక చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. తమ ప్రభుత్వ హయాంలో దళిత పారిశ్రామిక వేత్తలను తయారు చేశామన్నారు. చేవెళ్లలో కాంగ్రెస్ ఇచ్చిన దళిత గిరిజన డిక్లరేషన్ లో ఇచ్చిన హామీల మేరకు 12 లక్షల దళిత బందును ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళితులకు 18 శాతం, గిరిజనులకు 12 శాతం ప్రభుత్వ కాంట్రాక్టు ప్రొక్యూర్‌మెంట్‌లో రిజర్వేషన్ ఇస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలని కోరారు.దళితులకు 18 శాతం, గిరిజనులకు 12 శాతం ప్రభుత్వ కాంట్రాక్టు ప్రొక్యూర్‌మెంట్‌లో రిజర్వేషన్ ఇస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బలహీన వర్గాలకు కాంగ్రెస్ చేసిన ద్రోహానికి నిరసనగానే వాకౌట్ చేస్తున్నట్టు ప్రకటించారు. బీసీల సంఖ్యను ఐదు శాతం తగ్గించి బీసీల గొంతు కోసిన ప్రభుత్వ కుట్రను నిరసనగా వాకౌట్ చేస్తున్నానని తెలిపాం

# ఎస్సీ వర్గీకరణలకు ఆమోదం

మొదటి పేజీ తరువాయి)..

తొలుత గత ఏడాది సెప్టెంబరు 12న నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో మంత్రులు దామోదర్ రాజ నరసింహ, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, ఎంపీ మల్లు రవి సభ్యులుగా మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. అనంతరం అక్టోబరు 11న రిటైర్డ్ జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ జీవో నంబర్ 8ని విడుదల చేసింది. వర్గీకరణపై సమగ్రంగా అధ్యయనం చేసిన కమిషన్.. 2011 జనాభా లెక్కల ప్రకారమే వర్గీకరణ ప్రక్రియను నిర్వహించింది. ఫిబ్రవరి మూడో తేదీన మంత్రివర్గ ఉప సంఘానికి తన నివేదికను అందించింది.

### కమిషన్ చెప్పిందే చేద్దాం..

ఎస్సీ ఉప కులాల్లో ఎవరిని ఏ గ్రూపులో చేర్చాలన్న అంశంపై సొంత నిర్ణయం వద్దని, ఏకసభ్య కమిషన్ సిఫార్సు చేసిన దానికే కట్టుబడి ఉందామని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. అసెంబ్లీ ప్రత్యేక సమావేశానికి ముందు మంగళవారం కమిటీ హాల్లో క్యాబినెట్ సమావేశమైంది. జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికను అందులో ప్రవేశపెట్టారు. అనంతరం దానిపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. మొదటి గ్రూప్‌లో 15 కులాలను, రెండో గ్రూప్‌లో 18, మూడో గ్రూప్‌లో 26 కులాలను చేర్చాలని కమిషన్ సిఫార్సు చేసింది. వీటిలో ఏ కులాన్నైనా ఒక గ్రూపు నుంచి మరో గ్రూపునకు మార్చాలా? అన్న దానిపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. అయితే, ఈ అంశంలో వేలు పెట్టకూడదని, ఏకసభ్య కమిషన్ సిఫార్సుకే కట్టుబడి ఉండాలని చివరకు నిర్ణయించింది.

### మూడు గ్రూపులు..

క్యాబినెట్ ఆమోదం తర్వాత జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికను మంగళవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించారు. నివేదికలోని సిఫారసుల ప్రకారం ఎస్సీలను మూడు



గ్రూపులుగా వర్గీకరిస్తున్నట్లు అసెంబ్లీలో ప్రభుత్వం ప్రకటించింది. ఆయా వర్గాలు, జనాభా, సామాజిక, ఆర్థిక, విద్య తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని మొత్తం 59 కులాలను వర్గీకరించినట్లు తెలిపింది. దాని ప్రకారం.. అత్యంత వెనకబడిన 15 కులాలను గ్రూప్-1గా పేర్కొంది. ఎస్సీల్లో వారి జనాభా 3.288 శాతం. వీరికి 1 శాతం రిజర్వేషన్ కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. ఇక, మాదిగ, 18 ఉప కులాలను గ్రూప్-2గా పేర్కొంది. వాటి జనాభాను 62.748 శాతంగా పేర్కొంది. ఈ కులాల్లో ఒక్క మాదిగల జనాభా శాతమే 61.967 శాతం (32,33,642)గా పేర్కొంది. ఈ గ్రూపులోని మాదిగ, ఉప కులాలకు 9 శాతం రిజర్వేషన్‌ను ఖరారు చేసింది. ఇక, మాల, 26 ఉప కులాలను కలిపి గ్రూప్-3గా వర్గీకరించింది. ఎస్సీల్లో వారి జనాభాను 33.963 శాతంగా పేర్కొంది. వీరిలోనూ ఒక్క మాలల జనాభానే 29.265 శాతం (15,27,143)గా వివరించింది. మాల, ఇతర ఉప కులాలకు కలిపి 5 శాతం రిజర్వేషన్‌ను కేటాయించింది.

### క్రీమీలేయర్‌కు నో

ఎస్సీ వర్గీకరణలో భాగంగా రిజర్వేషన్‌తోపాటు క్రీమీలేయర్ విధానాన్ని కూడా అమలు చేయాలని ఏక సభ్య కమిషన్ సిఫారసు చేసింది. దీనితో కలిపి మొత్తం నాలుగు సిఫారసులు చేసింది. వీటిలో క్రీమీలేయర్ మినహా మిగిలిన మూడు సిఫారసులను ప్రభుత్వం ఆమోదించింది. క్రీమీలేయర్ సిఫారసును ప్రభుత్వం తిరస్కరించింది. క్రీమీలేయర్ అంటే ఇప్పటికే వివిధ రంగాలు, వివిధ రూపాల్లో రిజర్వేషన్ల లబ్ధి పొందిన వారి రెండో తరానికి ఆ ప్రయోజనాన్ని మినహాయించడం. దీని ప్రకారం.. ఎమ్మెల్యేలు, ఎంపీలు, జడ్పీ చైర్‌పర్స న్లు, మేయర్లు సహా ప్రజా ప్రతినిధులతోపాటు గ్రూప్-1 సర్వీసుల్లో ఉన్న వారిని క్రీమీలేయర్‌గా పరిగణించాలని సూచించింది. ఈ వ్యక్తుల రెండో తరం రిజర్వేషన్ల ప్రయోజనం పొందకుండా మినహాయించాలని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సూచించింది. దీనిని ప్రభుత్వం తిరస్కరించింది. ఇక, నివేదికలోని రెండో సిఫారసు.. ఉద్యోగ ఖాళీల భర్తీల్లో ప్రాధాన్య క్రమాన్ని పాటించడం. దీని ప్రకారం.. ఉద్యోగ ఖాళీల భర్తీ క్రమంలో గ్రూప్-ఐలో గుర్తించిన కులాలతో ఆ ఖాళీలు భర్తీకాకపోతే.. వాటిని తదుపరి ప్రాధాన్య గ్రూప్ అయిన రెండో గ్రూప్‌లోని కులాల ద్వారా భర్తీ చేయాలి. అప్పటికీ ఆ పోస్టులు భర్తీ కాకపోతే.. ఆ తర్వాత ఉన్న గ్రూప్-3లోని కులాల ద్వారా భర్తీ చేయాలని సిఫారసు చేసింది. ఒకవేళ, మూడు గ్రూపుల్లో తగిన అభ్యర్థులు లేకపోతే వాటిని క్యారీ ఫార్వర్డ్ చేయాలని పేర్కొంది. మూడో సిఫారసు కింద.. ఈ మూడు గ్రూపుల వారికి రోస్టర్‌లను సూచించింది. దాని ప్రకారం గ్రూప్-1కు 7 రోస్టర్ పాయింట్లు, గ్రూప్-2లో ఉన్నవారికి 2, 16, 27, 47, 52, 66, 72, 87, 97 పాయింట్లను, గ్రూప్-3లో ఉన్న వారికి 22, 41, 62, 77, 91 చొప్పున రోస్టర్ పాయింట్లను ప్రతిపాదించింది.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999